విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో విలేకరులుగా పనిచేయడానికి ఆహ్వానిస్తున్నాము. సామాజిక దృక్పదం, అవినీతి, అక్రమాలపై అక్షర గళాన్ని వినిపించే దమ్మున్న విలేకరులు 'అక్షర వెలుగు' తెలుగు దిన పత్రికలో పని చేయడానికి ఈ క్రింది మేయిల్ అడ్రస్‌కు వివరాలను పంపండి

Mail: aksharavelugudaily@gmail.com

8985893382

www.aksharavelugu.com

# అక్షర వెలుగు

జనం కోసం - మన అక్షరం

తెలుగు దిన పత్రిక

మంగళ వారం
24. 05. 2022

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్
సంపుటి - 01, సంచిక-86
పేజీలు - 4 వెల రూ. 5

ఎడిటర్ :
గోసుకొండ పృథ్విరాజు

Published From Hyderabad Circulated by Hyderabad, Rangareddy, Nalgonda, Karimnagar, Warangal, Mahaboobnagar, Kammam, Medak

## హైదరాబాద్‌లో అతిపెద్ద ఫార్మా సిటీ






- లైఫ్ సైన్సెస్ క్యాపిటల్‌గా మార్పు
- దావోస్ వేదికగా మంత్రి కెటిఆర్ వెల్లడి

**హైదరాబాద్, మే 23 (అక్షర వెలుగు):** ప్రపంచంలోనే అతిపెద్ద ఫార్మా క్లస్టర్ హైదరాబాద్‌లో ఏర్పాటు చేయబోతున్నట్లు తెలంగాణ ఐటీ, పరిశ్రమల మంత్రి కల్వకుంట్ల తారకరామారావు తెలిపారు. ప్రపంచ స్థాయిలో హైదరాబాద్ ఫార్మా సిటీని ఏర్పాటు చేస్తున్నామని, అంతర్జాతీయ ప్రాధాన్యత ఉన్న ప్రాజెక్టుకు కేంద్రం మద్దతు లేదన్నారు. లైఫ్ సైన్సెస్.. డిజిటల్ డ్రగ్ డిస్కవరీ వైపు వెళ్తోందని, ఐటీ, ఫార్మారంగం కలిసి పని చేయాల్సి ఉంటుందన్నారు. లైఫ్ సెన్సెస్ క్యాపిటల్‌గా హైదరాబాద్ నిలిచిందని అన్నారు. స్విట్జర్లాండ్ దావోస్ వరల్డ్ ఎననామిక్స్ ఫోరం సదస్సులో కేటీఆర్ పాల్గొన్నారు. తెలంగాణలో జరిగిన లైఫ్ సెన్సెస్ 2వ

## భారత్, జపాన్‌ది ఆధ్యాత్మిక సాంస్కృతిక బంధం

- భారత్ అభివృద్ధిలో జపనీయులది కీలక భూమిక
- ప్రవాసభారతీయుల సమావేశంలో మోడీ వెల్లడి
- పలువురు దిగ్గజ కంపెనీల అధిపతులతో భేటీ

**టోక్యో, మే 23 (అక్షర వెలుగు):** ఇండియా అభివృద్ధి ప్రయాణంలో జపాన్‌ది కీలకపాత్ర అని ప్రధాని నరేంద్రమోడీ అన్నారు. భారత్, జపాన్ సహజ భాగస్వాములన్నారు. జపాన్, భారత్ మధ్య సాన్నిహిత్యం, ఆధ్యాత్మికత, సన్నిహిత సహకారం ఉందన్నారు. బుద్ధ భగవానుడి బాటలో నడవటం నేటి ప్రపంచానికి చాలా అవసరమని.. మానవాళి ఎదుర్కొంటున్న సవాళ్లకు పరిష్కారం అదొక్కటేనన్నారు. ప్రవాస భారతీయులు విదేశాల్లో ఉంటున్నా మాతృభూమిని మరువకపోవడం అతిపెద్ద బలమని చెప్పారు. జపాన్ పర్యటనలో ఉన్న ప్రధాని మోడీ.. టోక్యోలో ప్రవాస భారతీయుల సమావేశంలో మాట్లాడారు. భారతదేశ అభివృద్ధి ప్రయాణంలో జపాన్ పెట్టుబడులు ముఖ్యమైన పాత్ర పోషించాయని ప్రధాని మోదీ అన్నారు. సోమవారం ప్రవాస భారతీయులను ఉద్దేశించి మాట్లాడారు. మరోవైపు జపాన్‌కు చెందిన 30పైగా దిగ్గజ వ్యాపార 2వ



### ఎన్ఇసి ఛైర్మన్‌తో మోడీ భేటీ

దేశంలో టెక్నాలజీ అభివృద్ధిపై చర్చలు

**న్యూఢిల్లీ, మే 23 (అక్షర వెలుగు):** రెండ్రోజుల జపాన్ పర్యటనలో భాగంగా.. ఎన్ఇసి కార్పొరేషన్ ఛైర్మన్ నోబుహిరో ఎండోతో ప్రధాని మోడీ సమావేశమయ్యారు. టెలీ కమ్యూనికేషన్ రంగంలో ఎన్ఈసీ పాత్రను ప్రధాని మోడీ ప్రశంచించారు. భారత్‌లో అభివృద్ధి చెందుతున్న టెక్నాలజీల గురించి ఎన్ఇసి ఛైర్మన్ తో మోడీ చర్చించినట్లు విదేశాంగ శాఖ తెలిపింది. యూనిక్లో సీఈవో తదాషి యానే తో టెక్స్ టైల్ మార్కెట్, టెక్స్ టైల్ ప్రాజెక్టుల కోసం ప్రొడక్షన్ లింక్డ్ ఇన్సెంటివ్ పథకం కింద.. పెట్టుబడి అవకాశల గురించి చర్చించారు. సుజుకి మోటర్ కార్పొరేషన్ సలహాదారు ఒసామ్ సుజుకీ, సాఫ్ట్ బ్యాంక్ గ్రూప్ కార్పొరేషన్ బోర్డు డైరెక్టర్ మసయోషి సన్ లతో సమావేశమయ్యారు. 2022, మే 24వ తేదీ మంగళవారం క్వాడ్ సమ్మిట్ లో పాల్గొననున్నారు.

## ఉమ్మడి జిల్లాలో ప్రశాంతంగా టెన్త్ పరీక్షలు

అంబులెన్స్‌లో వచ్చి పరీక్ష రాసిన విద్యార్థి

**నల్గొండ, మే 23 (అక్షర వెలుగు):** ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యాప్తంగా పదవ తరగతి పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యాప్తంగా 240 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. పరీక్షలకు మొత్తం 42003 మంది విద్యార్థులు హాజరు కానున్నారు. ఉదయం 9:30 నుంచి మధ్యాహ్నం 12:45 వరకు





### తెలంగాణలో పదోతరగతి పరీక్షల సందడి

**హైదరాబాద్, మే 23 (అక్షర వెలుగు):** రెండేళ్ల తర్వాత తెలంగాణ రాష్ట్రంలో పదో తరగతి పరీక్షలు సోమవారం ప్రారంభమయ్యాయి. ఉదయం 9:30 గంటల నుంచి మధ్యాహ్నం 12 :45 వరకు కొనసాగనున్నాయి. తెలంగాణలో మొత్తం 5 లక్షల 9,275 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 2,861 పరీక్షా కేంద్రాలను అధికారులు ఏర్పాటు చేశారు. ఎగ్జామ్ హాల్ లోకి 5 నిమిషాలు ఆలస్యమైనా అనుమతిస్తామని అధికారులు తెలిపారు. ఈ క్రమంలో రెండేళ్ల విరామం తరవాత విద్యార్థులకు రాష్ట్రవ్యాప్తంగా పదో తరగతి పరీక్షలు ప్రారంభమయ్యాయి. కరోనా కారణంగా రెండేండ్ల తర్వాత మొదటిసారిగా 2వ

## రాజకీయాలు చేయడానికి రాలేదు.. రాజకీయాలు మార్చడానికి వచ్చాం




విలేకరుల సమావేశంలో

రాష్ట్ర సెర్చ్ కమిటీ చైర్పర్సన్ ఇందిరా శోభన్

**హైదరాబాద్, మే 23 (అక్షర వెలుగు):** ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యాలయంలో రాష్ట్ర సెర్చ్ కమిటీ చైర్పర్సన్ ఇందిరా శోభన్ జరిగిన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇందిరాశోభన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్రావు ఢిల్లీ, పంజాబ్ రాష్ట్ర పర్యటనలో ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ కన్వీనర్ ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్, పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్ మాన్‌ను కలిసిన సందర్భములో గతములో రైతు వ్యతిరేక చట్టాలపై పోరాడుతు అమరులైన పంజాబ్ రైతులకు 3 లక్షల సహాయము, గాల్వాన్ అమరజవానులకు 10 లక్షల సహాయము ప్రకటించిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ అందులో భాగముగా ఢిల్లీ పర్యటనలో కెసిఆర్ ప్రపంచ దృష్టిని ఆకర్షిస్తున్న ఢిల్లీ మోడల్ విద్యా, వైద్య విధానాలను కూడా పరిశీలించడానికి ఢిల్లీ ప్రభుత్వ పాఠశాలలను, మోహల్ల క్లినిక్ లను సందర్శించి కొనియాడారు. ఢిల్లీ మోడల్ భారత దేశం మొత్తము అమలుకావలని కోరారు. తదుపరి పంజాబ్ రాష్ట్రంలో రాష్ట్ర ముఖ్యమంత్రి భగవంత్ మాన్‌ని కలసి రైతులకు చెక్కులు అందచేశారు. గతములో ఆమ్ ఆద్మీ పార్టీ ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ 2వ

## ఇక్కడి రైతులను పట్టించుకోని కెసిఆర్ మర్మమేమిటో!

- రెడ్డి కులం కాదు.. టైటిల్ మాత్రమే
- అందరిని ఆదుకుని బువ్వపెట్టే కులం
- పిసిసి చీఫ్ రేవంత్ రెడ్డి వ్యాఖ్య



**హైదరాబాద్, మే 23 (అక్షర వెలుగు):** ముఖ్యమంత్రి కేసీఆర్‌పై టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి... వ్యంగ్యాస్త్రాలు సంధించారు. పంజాబ్ రైతులకు సీఎం కేసీఆర్ ఆర్థికసాయం అందజేయడంపై రేవంత మండిపడ్డారు. తెలంగాణ రైతులను కనీసం పలకరించని కేసీఆర్... పంజాబ్ రైతులకు సాయం చేయడం పట్ల మర్మమేమిటోనని అనుమానం వ్యక్తం చేశారు. అయినవారికి ఆకుల్లో కానివారికి కంచాల్లో అంటే ఇదేనేమోనంటూరేవంత్ రెడ్డి చురకలంటించారు. తెలంగాణలో రోజుకు ముగ్గురు రైతులు ఆత్మహత్యలు చేసుకుంటుంటే ఫాంహౌస్ గడప దాటి ఒక్క కుటుంబాన్ని కూడా పరామర్శించని కేసీఆర్... పంజాబ్ రైతులకు పరిహారం ఇచ్చారని ట్విటర్ వేదికగా రేవంత్ రెడ్డి మండిపడ్డారు. ఈ మర్మమేమిటో మన రైతన్నలకు అర్థం కాదనుకుంటున్నారా... అని సీఎంను ఉద్దేశించి వ్యాఖ్యలు చేశారు. ఇదిలావుంటే రెడ్డి అనేది కులం కాదు రెడ్డి అనేది టైటిల్ అని అన్నారు పీసీసీ చీఫ్ రేవంత్ 2వ

## ప్రగతిభవన్ ముట్టడించిన పిడిఎస్‌యు

ఉద్యోగ ఖాళీల భర్తీ, నిరుద్యోగ భృతి కోసం డిమాండ్

**హైదరాబాద్, మే 23 (అక్షర వెలుగు):** ముఖ్యమంత్రి అధికారిక నివాసమైన ప్రగతిభవన్ వద్ద కాసేపు ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. నిరుద్యోగులు, విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ పీడీఎస్‌యూ, పీవైఎల్ నాయకులు ప్రగతిభవన్‌ని ముట్టడించారు. నిరుద్యోగ భృతితో పాటు... పెండింగ్‌లో ఉన్న ఖాళీ ఉద్యోగాలకు వెంటనే నోటిఫికేషన్ జారీ చేయాలని డిమాండ్ చేశారు. ప్రగతిభవన్ సమీపంలోని పోలీసులు నాయకులను అడ్డుకొని అదుపులోకి తీసుకున్నారు. దీంతో కాసేపు అక్కడ ఉద్రిక్త వాతావరణం నెలకొంది. సీఎం కేసీఆర్ వెంటనే నిరుద్యోగులు, విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. అరెస్టు చేసిన పీడీఎస్‌యూ, పీవైఎల్ నాయకులను పోలీసులు గోషామహల్ స్టేడియానికి తరలించారు.నిరుద్యోగ భృతితో పాటు.. పెండింగ్‌లో ఉన్న ఖాళీ ఉద్యోగాలకు వెంటనే నోటిఫికేషన్ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ పీడీఎస్‌యూ, పీవైఎల్ నాయకులు ప్రగతి భవన్ ముట్టడికి యత్నించారు. అప్రమత్తమైన పోలీసులు నాయకులను అడ్డుకొని అరెస్టు చేశారు.



## ఆషాఢ బోనాలు ఘనంగా నిర్వహిస్తాం



**హైదరాబాద్, మే 23 (అక్షర వెలుగు):** పాత నగర ఆషాఢ మాస బోనాల ఉత్సవాలను వైభవంగా నిర్వహిస్తామని ఉమ్మడి దేవాలయాల ఊరేగింపు కమిటీ చైర్మన్ రాకేశ్ తివారీ తెలిపారు. సుల్తాన్‌షాహీ శ్రీ జగదాంబ ఆలయంలో సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా రాకేశ్ తివారీ మాట్లాడుతూ పాత నగరంలో జూలై 17న ఘట స్థాపన, 24న బోనాల సమర్పణ, 25న ఘటాల ఊరేగింపు ఉంటుందని తెలిపారు. జూన్ 30న గోల్కొండ జగదాంబ 2వ

## కొత్త పంచాయితీలకు పక్కా భవనాలు

- గ్రామాల్లో రోడ్లు, డ్రైనేజీల ఏర్పాటు
- పంచాయితీల కోసం వెయ్యికోట్ల కేటాయింపు
- సమీక్షలో వెల్లడించిన మంత్రి ఎర్రబెల్లి



**హైదరాబాద్, మే 23 (అక్షర వెలుగు):** రాష్ట్రంలో కొత్తగా ఏర్పడిన గ్రామ పంచాయతీలకు త్వరలోనే పక్కా భవనాలు, రోడ్లు, డ్రైనేజీల వ్యవస్థను ఏర్పాటు చేస్తామని పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు చెప్పారు. ఇందుకు సీఎం కేసిఆర్ సరిపడా నిధులు ఇచ్చారని తెలిపారు. కొత్త గ్రామ పంచాయతీల భవనాలు, మౌలిక సదుపాయాల కోసం సిఎం కెసిఆర్ బడ్జెట్‌లో వెయ్యి కోట్లు పెట్టారని తెలిపారు. ముఖ్యమంత్రి ఆదేశానుసారం త్వరలోనే ఎస్టీ శాసన సభ్యులతో సమావేశమై ఈ అంశంపై విస్తృతంగా చర్చిస్తామని అన్నారు. అలాగే నిధుల విడుదల వంటి పలు అంశాలపై చర్చించడానికి ఆర్థికశాఖ మంత్రి హరీశ్ రావుతో త్వరలో భేటీ అవుతామని ఆయన చెప్పారు. ఎస్టీ గ్రామాల రోడ్లు, డ్రైనేజీ, కొత్త గ్రామ పంచాయతీ భవనాలు వంటి 2వ

## బాలుడి ప్రాణం తీసిన సవతి తల్లి

రెండో ప్రయత్నంలో అసువులు బాసిన బాలుడు

**హైదరాబాద్, మే 23 (అక్షర వెలుగు):** తనకు అడ్డుగా ఉన్నాడనే కోపంతో కుమారుడిని సవతి తల్లి రెండు వారాల క్రితం భవనం నుంచి తోసేసింది. గాయాలతో ఆస్పత్రిలో చికిత్స అనంతరం ఇంటికొచ్చిన కుమారుడిని గొంతు నులిమి చంపేసింది. కాచిగూడ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గోల్నాకలో ఉంటున్న భాస్కర్ ప్రైవేట్ ఉద్యోగి. అతడి కుమారుడు ఉజ్వల్ (7) రెండు వారాల క్రితం భవనంపై నుంచి కింద పడడంతో గాయాలయ్యాయి. ఆస్పత్రిలో చికిత్స అనంతరం కాస్త కోలుకోవడంతో రెండు రోజుల క్రితం ఇంటికి తీసుకొచ్చారు. సవతి తల్లి సరిత 2వ

## పంజాబ్ రైతులకు పంచే అధికారమెవరు ఇచ్చారు: షర్మిల



**హైదరాబాద్, మే 23 (అక్షర వెలుగు):** రాష్ట్ర ప్రజల పైసలను పంజాబ్ రైతులకు పంచడానికి మీ తాత జాగీరా అని సీఎం కేసీఆర్‌ను ఉద్దేశించి వైఎస్సార్‌టీపీ చీఫ్ షర్మిల మండిపడ్డారు. ఇక్కడి రైతులు ఆత్మహత్యలు చేసుకుంటుంటేపట్టదా అని ఒక ప్రకటనలో మండిపడ్డారు. తెలంగాణ రైతుల ఉసురు తీస్తూ 2వ

## జడ్జిలపై విమర్శలు చేయడం ఫ్యాషన్‌గా మారింది

- జిల్లాల్లో జడ్జిలకు కనీస రక్షణ లేకుండా పోయింది
- అడ్వకేట్లు కూడా న్యాయవ్యవస్థలో భాగమే
- సుప్రీం ధర్మాసనం మండిపాటు



**న్యూఢిల్లీ, మే 23 (అక్షర వెలుగు):** జడ్జిలపై విమర్శలు చేయడం ఫ్యాషనైపోయిందని సుప్రీంకోర్టు అభిప్రాయపడింది. ఇలాంటి ఘటనలు రోజురోజుకూ పెరుగుతుండటంపై ఆందోళన 2వ

## వేములవాడకు పెరిగిన భక్తుల రద్దీ

రాజన్నను దర్శించుకున్న ఎమ్మెల్సీ



వేములవాడ, **మే 23 (అక్షర వెలుగు):** వేములవాడ రాజ రాజేశ్వరస్వామి ఆలయం సోమ వారం భక్తులతో కిక్కిరిసింది. వేకువజాము నుంచే భక్తులు స్నానాలు ఆచరించి, స్వామివారికి ప్రీతికరమైన కోడెమొక్కులు చెల్లించుకున్నారు. పలువురు భక్తులు కల్యాణకట్టలో తలనీలాలు సమర్పించారు. ఆ తర్వాత క్యూలైన్లలో బారులు తీరి స్వామివారిని దర్శించుకున్నారు. పలువురు భక్తులు కల్యాణాలు, చండీహోమం, సత్యనారాయణవ్రతాల్లో పాల్గొన్నారు. వివిధ ఆర్జితసేవల ద్వారా ఆర్జిత సేవల ద్వారా ఆలయానికి సుమారు రూ.22 లక్షల ఆదాయం సమకూరిందని, స్వామివారిని 40వేల మందికిపైగా భక్తులు దర్శించుకున్నట్లు ఆలయ అధికారులు వెల్లడించారు. భక్తులకు ఇబ్బందులు కలగకుండా ఆలయ ఈవో 2వ

## దేవుడిని దోచుకునే రకం కల్వకుంట్ల కుటుంబానిది

- రోహింగ్యాలకు పాస్‌పోర్టులు ఇచ్చే పరిస్థితి వచ్చింది
- ఎమ్మెల్సీ కవిత తీరుపై మండిపడ్డ ఎంపి అర్వింద్



**నిజామాబాద్, మే 23 (అక్షర వెలుగు):** కల్వకుంట్ల కుటుంబం దేవుడినే దోచుకునే రకమని ఎమ్మెల్సీ కవితపై ఎంపీ అర్వింద్ విమర్శించారు. యాదాద్రి ఆలయ అభివృద్ధి పేరుతో జేబులు 2వ

## సంపాదకీయం

# పెంచింది కొండంత.. తగ్గించింది పిసరంత !

పెట్రోల్, డీజిల్‌తోపాటు వంట గ్యాస్ ధరలను భారీగా పెంచుకుంటూ పోయిన కేంద్ర ప్రభుత్వం.. కంటి తుడుపు చర్యగా ధరలను స్వల్పంగా తగ్గించింది. కేంద్రం పెట్రోల్‌పై రూ.8, డీజిల్‌పై రూ.6 మేర ఎక్సైజ్ సుంకాన్ని తగ్గించిన సంగతి తెలిసిందే. పెంచింది కొండంత అయితే తగగ్గించింది మాత్రం పిసరంత అని చెప్పుకోక తప్పదు.పైగా తగ్గింపు వల్ల లక్షకోట్లు నష్టపోవాల్సివస్తుందన్న నిర్మలాసీతారామన్ వ్యాఖ్యలు దారుణం కాక మరోటి కాదు. అయినా ఇప్పటికీ పెట్రో ధరలు సామాన్యుడిపై పెను భారాన్ని మోపేలానే ఉన్నాయి. పలుమార్లు పెంచిన కేంద్రం ఒక్కసారి స్వల్పంగా తగ్గించడంతో ధరలు అదుపులోకి రావు. నిజానికి ధరలు తగగ్గించి ప్రజలకు అందుబాటులో ఉండకుండా టాక్స్‌ల పేరుతో ప్రభుత్వమే వ్యాపారం చేయడం దారుణంకాక మరోటి కాదు. పన్నుల హేతుబద్దీకరణ జరగాలి. పన్నలును వ్యాపారదృష్టితో కాకుండా ప్రజల కోణంలో విధించేలా ఉండాలి. అధికారం ఉందికదా అని ఎడాపెడా పన్నులు విధిస్తే నష్టపోయేది ప్రజలు మాత్రమే. పాలకులు తమ జల్సాలను, అవినీతిని తగ్గించుకుంటే ప్రజలకు పన్నుల భారం పడదు. కానీ వారు తమ విలాసాల కోసం ప్రజలు పన్నుల రూపంలో కట్టిన డబ్బులను వాడే స్తున్నారు. పథకాల పేరుతో పందేరం చేస్తున్నారు. విమర్శలు చేస్తున్న వారు కూడా ఈ విషయం గుర్తించాలి. దేశంలో పెట్రోల్, డీజిల్ ధరల పెరుగుదలకు కారణం ఏంటి? దానికి బాధ్యులు ఎవరు? ముందుగా ధరలు పెంచింది ఎవరు? ఇప్పుడు తగ్గింపు పేరుతో ప్రజలను మోసం చేస్తుంది ఎవరు? అంటూ కెటిఆర్ ప్రశ్నించారు. మోదీ ప్రధాని కాకముందు.. అయ్యాక.. క్రూడాయిల్ ధరలు తగ్గాయి కానీ పెరుగ లేదని, అయినా ధరలు మాత్రం భారీగా ఎందుకు పెరిగాయని నిలదీశారు. 'మే 2014, మే 2022లో క్రూడ్ ఆయిల్ ధర ఏ మాత్రం పెరగలేదు. కానీ, అప్పుడు లీటర్ పెట్రోల్ ధర రూ.70 ఉంటే ఇప్పుడు రూ.120కి చేరింది. తెలంగాణలో వ్యాట్ అప్పుడూ, ఇప్పుడూ ఏ మాత్రం మారలేదు. మరి ధరలు పెరిగేందుకు కారణం ఏంటి? దీనికి బాధ్యులు ఎవరు? స్పెషల్ అడిషనల్ ఎక్సైజ్ డ్యూటీ, రోడ్ అండ్ ఇన్‌ఫ్రాస్టక్చర్ సెస్, అగ్రికల్చర్ అండ్ ఇన్‌ఫ్రాస్టక్చర్ డెవలప్‌మెంట్ సెస్ ఇవన్నీ ఏకపక్షంగా కేంద్ర ప్రభుత్వం విధించిన పెంపులో భాగమే. ఈ పన్నుల్లో దేనిలోనూ రాష్ట్రాలకు పైసా వాటా కూడా లేదు. కేంద్రం ఈ సెస్‌ను రద్దు చేస్తే ఇంధన ధరలు 2014 నాటి స్థాయికి చేరుకుంటాయి' అని ట్విట్టర్‌లో పేర్కొన్నారు. మోదీ ప్రధాని కాకముందు, అయ్యాక ధరల వివరాలను షేర్ చేశారు. నిజంగానే కెటిఆర్‌కు మంచి ఉద్దేశం ఉంటే విద్యుత్ ఛార్జీలు, భూముల ధరలు పెంచడం, రిజిస్ట్రేషన్ ఛార్జీలు పెంచడం, వైన్స్ ధరలు పెంచడం, ఇంటిపన్నుల ను పెండం వంటి వాటిపైనా చర్చించాలి. పాలకులు కేంద్రంలో,రాష్ట్రంలో ఎక్కడయినా పెండం తప్ప ప్రజల కోణంలో ఆలోచించడం లేదు. విమర్శలు చేస్తున్న కెటిఆర్ తెలంగాణ లో పన్నుల విధానంపై సమీక్షించుకోవాలి. ఇదిలావుంటే పెట్రోల్, డీజిల్‌పై ఎక్సైజ్ సుంకాన్ని తగ్గిస్తూ కేంద్రం నిర్ణయం తీసుకున్న నేపథ్యంలో... అధికార, ప్రతిపక్ష పార్టీలు మాటల యుద్ధానికి దిగాయి. పన్నుల తగ్గింపు పేరుతో ప్రజలను మభ్యపెట్టవద్దని కేంద్ర ప్రభుత్వాన్ని ఉద్దేశించి కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ వ్యాఖ్యానించారు. నిత్యావస రాల ధరలను తగ్గించి ప్రజలకు నిజమైన ఉపశమనం కల్పించాలన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రజలను ఫూల్స్ చేయడం ఆపాలని వ్యాఖ్యానించారు. 2020 మే నెలలో ఉన్న పెట్రోల్, డీజిల్ ధరలతో ప్రస్తుతం ఉన్న ధరలను పోల్చారు. పెట్రోల్ ధర 2020 మే 1న రూ.69.50 ఉంటే... ప్రస్తుతం రూ.96.70గా ఉంది. ఇక నుంచి మళ్లీ రోజూ 80పైసలు, 30పైసలు చొప్పున ఇంధనం ధరలు పెరుగుతూ పోతాయని వ్యాఖ్యానించారు. నిజానికి కేంద్రం ఎక్సైజ్ సుంకం తగ్గించడం వల్ల ఆచరణలో ప్రజలకు ఎలాంటి ప్రయోజనం ఉండదు. ఈ పన్ను 2014లో రూ.9.48 ఉండగా, ప్రస్తుతం రూ.19.9 ఉంది. కేంద్ర నిర్ణయంతో ధరలు 2022 మార్చి స్థాయికి చేరాయి. ఇంకా పన్నులు ఎక్కువగానే ఉన్నాయి. 2014 స్థాయికి చేరితేనే ప్రజలకు నిజంగా ఉపశమనం లభిస్తుంది. ధరల విషయంలో మూడడుగులు ముందుకేసి, రెండడుగులు వెనక్కి వేయడం వల్ల ప్రజల జీవితాలు మెరుగుపడవని పాలకులు గుర్తించాలి. అభివృద్ధి, ప్రజసంక్షేమం కోసం యూపీఏ ప్రభుత్వం కంటే మోదీ ప్రభుత్వం చాలా ఎక్కువ కేటాయింపులు చేసిందని సహజంగానే ఆర్థికమంత్రి నిర్మలా సీతరామన్ వివరించారు. గడచిన ఎనిమిదేళ్లలో కేంద్రం అభివృద్ధి కార్యక్రమాలపై రూ.90.9లక్షల కోట్లు ఖర్చు చేసిందన్నారు. యూపీఏ పాలించిన పదేళ్ల కాలంలో అభివృద్ధి కార్యక్రమాలకు రూ.49.2లక్షల కోట్లు మాత్రమే ఖర్చు పెట్టారని తెలిపారు. ఇవన్నీ ఆర్‌బీఐ చెబుతున్న గణాంకాలేనని కేంద్ర మంత్రి స్పష్టం చేశారు. తద్వారా ప్రస్తుత ధరలను పరోక్షంగా సమర్థించు కున్నారు.ఎక్సైజ్ సుంకం తగ్గింపు కారణంగా రాష్ట్రాలకు ఇచ్చే కేంద్ర పన్నుల వాటాలో ఎలాంటి మార్పులు ఉండబోవని చెప్పారు. పెట్రోల్, డీజిల్‌పై విధించే రోడ్లు, మౌలిక సదుపాయాల సెస్‌కు పన్నుల కోత వర్తిస్తుందన్నారు. ఇక గతంలోనే ప్రధాని మోడీ వ్యాట్ తగ్గించాలని రాష్ట్రాలకు పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వ నిర్ణయానికి అనుగుణంగా రాష్ట్రాలు కూడా పన్నులను తగ్గించి ప్రజలకు ఉపశమనం కల్పించాలంటూ ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ సూచించారు. ఈ క్రమంలో కేరళ ప్రభుత్వం పెట్రోల్‌పై లీటరుకు రూ.2.41, డీజిల్‌పై రూ.1.36 మేర వ్యాట్‌ను తగ్గిస్తున్నట్టు ప్రకటించింది. రాజస్థాన్, మహారాష్ట్ర ప్రభుత్వాలు కూడా వ్యాట్‌ను తగ్గించాయి. పెట్రోల్‌పై రూ.2.48, డీజిల్‌పై రూ.1.16 మేర వ్యాట్‌ను తగ్గిస్తూ రాజస్థాన్ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. దీంతో ఆ రాష్ట్రంలో పెట్రోల్ ధర రూ.10.48, డీజిల్ ధర రూ.7.16 తగ్గింది. అలాగే మహారాష్ట్రలో... పెట్రోల్‌పై రూ.2.08, డీజిల్‌పై రూ.1.44 మేర వ్యాట్‌ను తగ్గిస్తున్నట్టు శివసేన నాయకత్వంలోని సర్కార్ ప్రకటించింది. బీజేపీ అధికారంలో ఉన్న కర్ణాటకలో ముఖ్యమంత్రి బసవరాజ్ బొమ్మై స్పందిస్తూ... రాష్ట్ర పన్నుల్లో కోత విధించే అంశాన్ని పరిశీలిస్తామని తెలిపారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ దెబ్బతినే ప్రమాదం ఉన్నందున వ్యాట్‌ను తగ్గించ బోమని గోవా ప్రభుత్వ వర్గాలు పేర్కొన్నాయి. తమకు కేంద్రం నుంచి రావాల్సిన రూ.97వేల కోట్ల బకాయి లను చెల్లిస్తే పెట్రోల్, డీజిల్‌పై పన్నులను తగ్గిస్తామని తృణమూల్ కాంగ్రెస్ అధికార ప్రతినిధి తెలిపారు. తమిళనాడు ఆర్థిక మంత్రి త్యాగరాజన్ మాట్లాడుతూ... పెట్రోల్, డీజిల్ ధరలను పెంచేటప్పుడు రాష్ట్రాలను కేంద్రం సంప్రదించకుండా, ఇప్పుడు మాత్రం రాష్ట్రాలు వ్యాట్‌ను తగ్గించాలనడం సరికాద న్నారు. కేంద్రం పెంచిన దాంట్లో 50శాతం మాత్రమే ఇప్పుడు తగ్గించిందని,ఇంకా పన్నులను తగ్గించాలని ఆయారాష్ట్రాలు డిమాండ్ చేశాయి. మొత్తంగా పెంచిన దానికన్నా తగ్గించింది పిసరంత అని అర్థం చేసుకోవాలి.

పృధ్విరాజ్ గోసుకొండ
ఎడిటర్

# ఈదురుగాలుల వర్షానికి తడిసి ముద్దయిన ఢిల్లీ

బలమైన గాలులతో పలుప్రాంతాల్లో నేలకూలిన చెట్లు

ప్రతికూలవాతావరణంతో విమన రాకపోకలకు అంతరాయం

ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఐఎండి హెచ్చరిక

**న్యూఢిల్లీ, మే 23 (అక్షర వెలుగు):** భారీ వర్షంతో దేశ రాజధాని ఢిల్లీ సోమవారం ఉదయం తడిసిముద్దయింది. బలమైన ఈదురుగాలులు, ఉరుములు, మెరుపులతో కురిసిన భారీ వర్షానికి లోతట్టు ప్రాంతాలు జలమయ మయ్యాయి. అనేక చోట్ల విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. కొన్ని ఇళ్లు ధ్వంసమయ్యాయి. ఢిల్లీ, నోయిడా, ఘజియాబాద్ పరిసర ప్రాంతాల్లో సోమవారం తెల్లవారుజాము నుంచి ఉరుములు, మెరుపులతో కూడిన గాలివాన కురుస్తోంది. సోమవారం ఢిల్లీ-ఎన్‌సీఆర్ పరిసర ప్రాంతాలలో గంటకు 50 నుంచి 80 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులతోపాటు ఉరుములతో కూడిన తుపాన్ కొనసాగే అవకాశం ఉందని భారత వాతావ రణశాఖ ఐఎండీ తెలిపింది. భారీవర్షం వల్ల ఢిల్లీలో పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం వాటిల్లింది. సోమవారం భారీవర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలు ఇంటి లోపలే ఉండాలని,బయటకు వెళ్లవద్దని ఐఎండీ సూచించింది. కిటికీలు, తలుపులు మూసివేయాలని,వీలైతే ప్రయాణాలను నివారించాలని ఐఎండీ కోరింది. ప్రజలు చెట్ల కింద తలదాచుకోవద్దని, సురక్షిత ప్రాంతాల్లో ఉండాలని ఐఎండీ సూచించింది. కాంక్రీట్ అంతస్తులపై పడుకోవద్దని, కాంక్రీట్ గోడలకు ఆనుకొని ఉండవద్దని, ఎలక్ట్రిక్రల్,ఎలక్ట్రానిక్ ఉపకరణాలను అన్‌ప్లగ్ చేయాలని ఐఎండీ తెలిపింది. గాలివాన వల్ల కచ్చాఇళ్లు, గోడలు, గుడిసెలు పడిపోతాయని వాతావరణశాఖ అధికారులు హెచ్చరించారు. భారీవర్షాల వల్ల ఢిల్లీ అంతర్జాతీయ విమానాశ్రయంలో పలు విమానాల రాకపోకలను తాత్కాలికంగా నిలిపివేశారు. గంటకు 50-80 కిలోమీటర్ల వేగంతో బలమైన గాలులు వీయడంతో పలుచోట్ల చెట్లు నేలకూలాయి. దీంతో ఆయా ప్రాంతాల్లో రాకపోక లకు అంతరాయం ఏర్పడింది. ప్రతికూల వాతావరణంతో విమానాల రాకపోకలు నిలిచిపోయాయి. గత కొన్ని రోజులుగా అత్యధిక ఉష్ణోగ్రతలతో భగ్గుమంటున్న ఢిల్లీలోని వాతావరణం కురిసిన వర్షంతో చల్లబడింది. సోమవారం ఉదయం 5.40 నుండి 7 గంటల మధ్య నగరంలో ఉష్ణోగ్రత 11 డిగ్రీల సెల్సియస్‌గా నమో దైందని భారత వాతావరణ శాఖ తెలిపింది. -వాతావరణ పరిస్థితులు సరిగా లేకపోవడంతో ఢిల్లీలోని ఇందిరా గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో విమాన రాకపోకలు నిలిచి పోయినట్లు ఎయిర్‌పోర్టు ట్విటర్ వేదికగా వెల్లడించింది. ప్రయాణికులు సంబంధిత విమానయాన సంస్థలను సంప్రదించి తదుపరి సమాచారం తెలుసు కోవాలని సూచించింది. రానున్న మరికొన్ని గంటల్లోనూ దుమ్ము తుపాను, ఉరుములతో కూడిన వర్షం కురిసే అవకాశముందని వాతావరణ శాఖ తెలిపింది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించింది.

## అంచం అడిగిన డాక్టర్‌పై సస్పెన్షన్ వేటు

కొండాపూర్ ఆస్పత్రి సందర్శనలో మంత్రి హరీష్ రావు చర్య



**హైదరాబాద్, మే 23 (అక్షర వెలుగు):** లంచం ఆరోపణలు వచ్చిన ఓ డాక్టర్‌పై ఆరోగ్యశాఖ మంత్రి హరీశ్ రావు సస్పెన్షన్ వేటు వేశారు. హైదరాబాద్ కొండాపూర్ ఏరియా ఆసుపత్రిని ఆకస్మికంగా సందర్శంచారు. ఈ క్రమంలోనే లంచం డిమాండ్ చేసిన ఓ డాక్టర్ నిర్వాకం బయటపడింది. డ్రైవింగ్ లైసెన్స్ ఫిట్ నెస్ సర్టిఫికెట్ కోసం మూర్తి అనే డాక్టర్ డబ్బులు అడిగారని బాధితులు మంత్రి హరీష్ రావుకు ఫిర్యాదు చేశారు. దీంతో వివరాలు అడిగి తెలుసుకున్న హరీష్ రావు డాక్టర్ మూర్తిపై సస్పెన్షన్ వేటు వేశారు మంత్రి. ఇలాంటివి సంఘటనలు మరోసారి పునరావృతమైతే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. వైద్యులకు, వైద్య సిబ్బందికి మంత్రి హరీష్ రావు పలు సూచనలు చేశారు. గైనకాలజీ వార్డులో ప్రతి రోజూ స్కానింగ్ నిర్వహించాలన్నారు. ఆస్పత్రికి అదనంగా రెండు అల్ట్రాసౌండ్ మెషన్లను పంపుతామని మంత్రి హామీ ఇచ్చారు. గైనకాలజీ వార్డులో సదుపాయాలను పరిశీలించారు. 60శాతానికి గా నార్మల్ డెలివరీలు కావడం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. సాధారణ ప్రసవాల సంఖ్యను పెంచాలని వైద్య సిబ్బందికి సూచించారు. ఆస్పత్రిలో అందుతున్న సేవల గురించి రోగులను, వారి సహాయకులను స్వయంగా అడిగి తెలుసుకున్నారు.

## ఇక్కడి రైతులను పట్టించుకోని కెసిఆర్ మర్మమేమిటో

(మొదటి పేజి తరువాయి) రెడ్డి. సమాజంలోని ఎస్సీలను,ఎస్టీలను, బీసీలను ,మహిళలను పేదలను ఆదుకుని అక్కున చేర్చుకుని బుక్కెడు బువ్వ పెట్టే కులం రెడ్డి కులమని..అందుకే రెడ్డి టైటిల్ ఇచ్చారన్నారు. ఆదుకునే గుణం, సేవా చేసే తత్వం ఉన్నది రెడ్డి కులానికి ఉందని..అందుకే సమాజంలో రెడ్డి కులం ఈ రోజుకి గౌరవింపబడుతుందన్నారు. కోట్ల విజయభాస్కర్ రెడ్డి, నీలం సంజీవరెడ్డి, మర్రి చెన్నారెడ్డి, కాసు బ్రహ్మానంద రెడ్డి, జైపాల్ రెడ్డి లాంటి వాళ్లు కష్టపడి, కృషిచేసి రెడ్డి సమాజం గౌరవాన్ని పెంచారన్నారు. అంతేగాకుండా వైఎస్ రాజశేఖర్ రెడ్డిని అందరూ తప్పకుండా గుర్తు చేసుకోవాలన్నారు. ఉమ్మడి ఏపీలో 2004, 2009 ఎన్నికల్లో 33 ఎంపీ సీట్లను గెలిచి ఇచ్చింది కాబట్టే కేంద్రంలో 10 సంవత్సరాలు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిందన్నారు. రాజశేఖర్ రెడ్డి ఎలా లోకాన్ని విడిచిపోయారో కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అలానే వెళ్లిందన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో 16 మంది ముఖ్యమంత్రులుగా ఉంటే 10 మందికి పైగా రెడ్డీలే ముఖ్యమంత్రులుగా ఉన్నారన్నారు. దీనికి కారణం గ్రామాల్లో భూమిని నమ్ముకున్న రెడ్లు వ్యవసాయాన్ని వదిలేయడమే కారణమన్నారు. వ్యవసాయం చేసే ప్రతి పేదవాడికి బువ్వ పెట్టారు కాబట్టే భూమిని నమ్ముకున్న రెడ్ల చేతుల్లో రాజ్యం ఉందన్నారు. ప్రతీ రెడ్డికి 5 ఎకరాలో, 10 ఎకరాలో ఉన్నప్పుడే ఈ రాష్ట్రం, దేశం తమ చేతుల్లో ఉంటుందని..రాజ్యం, రాజకీయం రెడ్ల చేతుల్లో ఉంటుంద న్నారు. గ్రామీణ ప్రాంతాల్లో రెడ్లు వ్యవసాయం వదిలేయడం వల్లే రెడ్లకు ప్రధాన్యత తగ్గిపోతుందన్నారు. వ్యసాయాన్ని వదిలేయడం ప్రమాదకరమన్నారు. వ్యవసాయాన్ని నమ్ముకుని పేదలకు సాయం చేసి రెడ్ల గౌరవాన్ని పెంచుకోవాలన్నారు. రెడ్లను నమ్ముకున్న వాళ్లు ఎవరూ మోసపోలే..నష్టపోలేదన్నారు. పార్టీలు గెలవాలంటే రెడ్ల చేతుల్లో పార్టీలు ఉండాలన్నారు. రెడ్లకు అవకాశమివ్వాలన్నారు. కాకతీయ సామ్రాజ్యం లో ప్రతాప రుద్రుడు వచ్చాక రెడ్డి సామంత రాజులను పక్కన పెట్టే పద్మనాయకులను దగ్గరికి తీశాడని రేవంత్ అన్నారు. పద్మ నాయకులు అంటే వెలమలని, రెడ్లను పక్కన పెట్టి వెలమలను దగ్గరికి తీయడంతో కాకతీయ సామ్రాజ్యం కూలిపోయిందన్నారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు రెడ్లకు, వెలమలకు పొసగదన్నారు.



## బేగంబజార్ పరువు హత్య కేసులో మరొకరి అరెస్ట్

మహేశ్ గోటియాను అదుపులోకి తీసుకున్న పోలీసులు

**హైదరాబాద్, మే 23 (అక్షర వెలుగు):** నగరంలోని బేగంబజార్ పరువు హత్య కేసులో మరొకరిని పోలీసులు అరెస్ట్ చేశారు. పరారీలో ఉన్న ఎ5 మహేష్ గోటియ యాదవ్(21)ను వెస్ట్ జోన్ టాస్క్ ఫోర్స్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పుణెలో మహేష్ అహియార్ గోటియ యాదవ్‌ను అరెస్ట్ చేశారు. ఈ కేసులో ఇప్పటికే నలుగురు నిందితులు విజయ్ యాదవ్, సంజయ్ యాదవ్, రోహిత్ యాదవ్, ఓ మైనర్ బాలుడు రిమాండ్ అయిన విషయం తెలిసిందే. ఈరోజు ఎ5 మహేష్ అహీయార్ యాదవ్(21)ను షాహీనాథ్ గంజ్ పోలీసులు రిమాండ్‌కు తరలించనున్నారు. అలాగే బేగంబజార్ కోల్సివాడకు చెందిన అభినవ్ యాదవ్ (26) ఇంకా పరారీలో ఉన్నాడు. అతని కోసం వెస్ట్ జోన్ టాస్క్‌ఫోర్స్, షాహినాద్ గంజి పోలీసులు గాలిస్తున్నారు. ఇదిలావుంటే పరువు హత్యకు గురైన నీరజ్ పర్వాన్ కేసు రిమాండ్ రిపోర్ట్‌లో కీలక అంశాలు అంశాలు వెలుగు చూశాయి. సంజన తల్లి నీరజ్-సంజనలను ముందుగానే హెచ్చరించినా.. వాళ్లు వినకపోవడం, తదనంతర పరిణామాలు సంజన బంధువుల్లో నీరజ్ పట్ల మరింత విద్వేషాన్ని రగిల్చిందని తెలుస్తోంది. కులాంతర వివాహం కావడంతో పరువు పోయి ఆ అవమానభారంతోనే నీరజ్‌ను హత్య చేసినట్లు పోలీసుల విచారణలో నిందితులు ఈ విషయాన్ని ఒప్పుకున్నారు. పెళ్లి, ఆ తర్వాత బాబు పుట్టినతర్వాత యాదవ అహీర్ సమాజ్‌కు చెందిన వ్యక్తులతో నీరజ్ రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేసినట్లు నిందితులు తెలిపారు. ఈ ఘటన తర్వాత యాదవ్ సమాజ్‌లోని కార్యక్రమాలకు సైతం సంజన కుటుంబీకులను పిలవకపోవడంతో ఆ కుటుంబం రగిలిపోయిందని అంటున్నారు. పైగా తమ కూతురు ఇంట్లో నుంచి వెళ్లిపోవడంతో.. ఎక్కడికి వెళ్లినా సంజన కుటుంబ సభ్యులు అవమానపడ్డట్లుగా చెబుతున్నారు. వాస్తవానికి గతేడాది ఏప్రిల్‌లో సంజనకు, మరో అబ్బాయితో నిశ్చితార్థం ఏర్పాటు చేశారు ఆమె కుటుంబ సభ్యులు. అయితే అంతకు ముందే ఇంట్లోంచి వెళ్లిపోయిన సంజన, నీరజ్‌ను షంషీర్‌గంజ్‌లోని సాయిబాబా ఆలయంలో ప్రేమపెళ్లి చేసుకుంది. ఈ క్రమంలో.. బాబు పుట్టాక తన తల్లితో సంజన మాట్లాడింది. ఆ సమయంలో.. ఎట్టిపరిస్థితుల్లో బేగం బజార్‌కు రావొద్దని సంజన తల్లి ఆ జంటను హెచ్చరించినట్లు రిపోర్ట్‌లో ఉంది. అయితే ఆమె హెచ్చరికలను లెక్క చేయని ఆ జంట.. బేగం బజార్‌లోనే ఉంది. దీంతో ఎలాగైనా నీరజ్‌ను హత్య చేయాలని ఎ÷-లాన్ చేసుకున్నారు నిందితులు. గురువారం జుమేరాత్ బజార్‌లో కత్తులు, రాడ్లు కొన్నారు. ఘటనకు ముందు పీకలదాకా మద్యం సేవించారు. శుక్రవారం రాత్రి నీరజ్ కోసం ఓ బాలుడితో రెక్కీ చేశారు. ఆ సమయంలో తాతతో కలిసి బైక్‌పై వెళ్తున్న నీరజ్ కంట్లో కారం చల్లి.. కత్తులతో దాడి చేసి హతమార్చారు.

## కొత్త పంచాయితీలకు పక్కా భవనాలు

(మొదటి పేజి తరువాయి) మౌలిక వసతులపై సోమవారం మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పేషీలో ఆయన అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మంత్రులు ఇంద్రకరణ్ రెడ్డి, సత్యవతి రాథోడ్, మల్లారెడ్డితో కలిసి ఆయా శాఖల ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను మంత్రులు మీడియాకు వివరించారు.ఆదిమ తెగల గూడాల్లో రోడ్ల కోసం పంచాయతీరాజ్ శాఖ 70 కోట్లు, గిరిజన సంక్షేమశాఖ 70 కోట్లు మొత్తం 140 కోట్లు రెడీగా ఉన్నాయి. ఇవేగాక రాష్ట్రంలోని 2400 కొత్త గ్రామ పంచాయతీల్లో భవనాల నిర్మాణం కోసం 300 కోట్లు పంచాయతీరాజ్, 300 కోట్లు గిరిజన సంక్షేమ నిధులు ఇవ?వనున్నాయన్నారు. త్వరలోనే గిరిజన, ఆదివాసీ గూడాల్లో తండాల్లో గ్రామ పంచాయతీ భవనాలు, సిసి రోడ్లు, డ్రైనేజీ పనులు చేపడతామని మంత్రులు వివరించారు. అయితే, ఈ నిధులు వినియోగంపై ఎస్టీ శాసన సభ్యులతో ఒక సమావేశం నిర్వహిస్తామని, అలాగే ఆర్థిక మంత్రి హరీశ్ రావుతో ఒక భేటీ ఉంటుందని మంత్రులు తెలిపారు. ఈ లోగా ప్రతిపాదనలు సిద్ధం చేయాల్సిందిగా సంబంధిత శాఖల అధికారులను ఆదేశించినట్లు మంత్రులు వివరించారు.

## రాజకీయాలు చేయడానికి రాలేదు.. రాజకీయాలు మార్చడానికి వచ్చాం



(మొదటి పేజి తరువాయి) హైదరాబాద్ నగరములో వచ్చిన వర్షాల వల్ల నష్టము జరిగినప్పుడు దాదాపు రూ 15కోట్ల సహాయము అందించారు. తెలంగాణ ముఖ్యమంత్రి కె సి ఆర్ హైదరాబాద్ నగరంలో ఢిల్లీ మోడల్ బస్తీ దవాఖానాలు తెరిచారు. ఉచితముగా ప్రతి ఇంటికి నెలకు 20 వేల లీటర్ల అందిస్తామని ప్రకటించారని అదంత ఒట్టి బూటకమని వారు తెలిపారు, అయితో ఇక్కడ ఒక విషయము ప్రస్తావించాలి గత 25 సంవత్సరాల ఉదరగొడుతున్న గుజరాత్ మోడీ మోడల్ పాలనను చూసి ఇంతవరకు ఈ ఒక్క ముఖ్యమంత్రి గుజరాత్ సందర్శించలేదని , గుజరాత్ మోడల్ ఒక డొల్ల మోడల్ అని ఆమె తెలిపారు. అయితే ఇతర రాష్ట్రాల ముఖ్యమంత్రులు, అంతర్జాతీయ ప్రముఖులు సందర్శించడానికి కారణం మా నాయకుడు అరవింద్ కేజ్రీవాల్ యొక్క ప్రభావంతమైన పాలన ఢిల్లీ మోడల్ ప్రతి రూపమని ఆమ్ ఆద్మీ పార్టీ రాజకీయాలు చేయడానికి రాలేదని రాజకీయాలు మార్చడానికి వచ్చామని అన్న మాటను తమ నాయకుడు నిలబెట్టుకున్నదాని ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ రాష్ట్ర చైర్ పర్సన్ ఇందిరా శోభన్ తెలిపారు. గత ఐయిదు రోజులుగా రైతుల గొసలు తెలుసుకోవడం గురించి సిద్దిపేట, చేవెళ్ల, మహబూబ్ నగర్, భువనగిరి, నల్లగొండ లోకసభ నియోజకవర్గం లోని ఐ క పి కేంద్రాలను తమ పార్టీ లోక సభ కన్వీనర్లతో కలిసి తాను సందర్శించి రైతుల బాధలు వర్ణతీతముగా ఉన్నాయని తెలిపారు ఇక్కడి బస్తీ దవాఖానకు పైన పటారం లోన లోటారమని విమర్శించారు కె సి ఆర్ ఒక రకముగ ప్రభుత్వ విద్యా, వైద్య విధానంలో వైఫల్యం చెందారని పరోక్షంగా ఒప్పుకున్నారని ఈ సందర్భముగా ఆద్మీ పార్టీ తెలంగాణ రాష్ట్ర చైర్ పర్సన్ ఇందిరా శోభన్ తెలిపారు. రాబోయే రోజుల్లో కె సి ఆర్ ప్రభుత్వము పై పోరాటము తీవ్రం చేస్తామని తెలిపారు.

## భూమి సర్వే కోసం లక్ష లంచం

ఎసిబికి చిక్కిన తహసీల్దార్

**పెద్దపల్లి, మే 23 (అక్షర వెలుగు):** భూమి సర్వే కోసం ఓ వ్యక్తి నుంచి లక్ష రూపాయాలు లంచం తీసుకుంటూ జిల్లాలోని అంతర్గాం తహసీల్దార్ సంపత్, ఆర్ఐ అజీం, ప్రైవేట్ ఉద్యోగి లింగస్వామి రెడ్ హ్యాండెడ్‌గా ఏసీబీకి పట్టుబడ్డారు. ఈ మేరకు ఏసీబీ డీఎస్పీ రమణమూర్తి తెలిపారు. అంతర్గాం మండలంలోని అకినపల్లి గ్రామానికి చెందిన రైతు పెద్దంపేట్ శంకర్ తన భూమి సర్వే కోసం దరఖాస్తు చేసుకున్నాడు. కాగా, భూమి సర్వే చేయాలంటే మూడు లక్షల వరకు అవుతుందని ఆర్ఐ అజీమ్ శంకర్‌కు చెప్పగా.. లక్ష రూపాయలు ఇచ్చేందుకు ఒప్పందం కుదుర్చుకున్నాడు. అనంతరం బాధితుడు ఏసీబీ అధికారులను సంప్రదించి వారి సూచనల మేరకు లక్ష రూపాయలను మధ్యవర్తికి ఇస్తుండగా ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. తాసిల్దార్ ను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నామని డీఎస్పీ తెలిపారు.

## హైదరాబాద్‌లో అతిపెద్ద ఫార్మా సిటీ

(మొదటి పేజి తరువాయి) అభివృద్ధిపై సదస్సులో చర్చ జరిగింది. కేటీఆర్‌తో పాటు డాక్టర్ రెడ్డీస్ ప్రతినిధి జీవీ ప్రసాద్‌రెడ్డి, పీడబ్ల్యూసీకి చెందిన మహ్మద్ అథర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ కరోనా వల్ల లైఫ్ సైన్సెస్, మెడికల్‌కు ప్రాధాన్యం పెరిగిందన్నారు. మెడికల్ రంగానికి ఊతమిచ్చేలా తెలంగాణ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ప్రపంచపోటీ తట్టుకోవాలంటే విప్లవాత్మకమైన సంస్కరణలు అవసరమని అభిప్రాయపడ్డారు. లైఫ్ సైన్సెస్‌లో ఇతర నగరాల కంటే

## పంజాబ్ రైతులకు పంచే అధికారమెవరు ఇచ్చారు: షర్మిల

(మొదటి పేజి తరువాయి) పంజాబ్ రైతులకు డబ్బులు పంపిణీ ఏంటని అన్నారు. ఇక్కడి రైతులను ఆదుకోవటానికి చేతులు రావు. పంటలు కొనటానికి మనసొప్పదు. సర్పంచ్ లకు బిల్లులు ఇయ్యడానికి నిధులుండవు. విద్యార్థులు ఫీజు రియంబర్స్ మెంట్ ఇవ్వడానికి నిధులు ఉండవు అని మండిపడ్డారు. సిద్దిపేట జిల్లా జగదేవ్ పూర్ మండలానికి చెందిన రైతు దబ్బేట మల్లేశం మృతి.. సర్కారు నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు. అప్పులు తెచ్చి పంచాయతీ పనులు చేసిన సర్పంచ్‌లు బిల్లులు రాక ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.

## ఆషాఢ బోనాలు ఘనంగా నిర్వహిస్తాం

(మొదటి పేజి తరువాయి) అమ్మవారికి, జూలై 3న విజయవాడ కనకదుర్గమ్మకు, 5న బల్కంపేట ఎల్లమ్మకు, 8న జూబ్లీహిల్స్ పెద్దమ్మకు, 14న సికింద్రాబాద్ ఉజ్జయినీ మహంకాళికి, 19న చార్మినార్ భాగ్యలక్ష్మికి, 21న లాల్‌దర్వాజ సింహవాహిని అమ్మవార్లకు సప్త బంగారు బోనాలు సమర్పిస్తామన్నారు. అనంతరం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## బాలుడి ప్రాణం తీసిన సవతి తల్లి

(మొదటి పేజి తరువాయి) శనివారం భర్తకు ఫోన్ చేసి ఉజ్వల్ నిర్జీవంగా పడి ఉన్నాడని చెప్పింది. ఇంటికి చేరుకున్న భాస్కర్ కుమారుడిని పరిశీలించగా, గొంతుపై కమిలిన చారలు కనిపించాయి. అనుమానం వచ్చి కాచిగూడ పోలీసులకు సమాచారం ఇచ్చాడు. పోలీసులు బాలుడిని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆస్పత్రికి తరలించి దర్యాప్తు చేపట్టారు. బాలుడిని గొంతు నులిమి హతమార్చినట్లు పోస్టుమార్టం నివేదికలో వెల్లడైంది. పోలీసులు సవతితల్లి సరితను ప్రశ్నించగా, ఉజ్వల్‌ను పథకం ప్రకారం హత్య చేసినట్లు ఒప్పుకుంది.

## భారత్, జపాన్‌ది ఆధ్యాత్మిక సాంస్కృతిక బంధం



(మొదటి పేజి తరువాయి) సంస్థల టాప్ ఎగ్జిక్యూటివ్‌లు, సీఈఓలతో సమావేశమయ్యారు. భారత్‌లో పెట్టుబడి అవకాశాలను వారికి వివరిం చారు మోదీ. భారతదేశ అభివృద్ధి ప్రయాణంలో జపాన్ పెట్టుబడులు ముఖ్యమైన పాత్ర పోషించాయని చెప్పారు. ఎంత పెద్ద సమస్య ఎదురొచ్చినా పరిష్కారాన్ని కనుగొనే సత్తా భారత్‌కు ఉందని పేర్కొన్నారు. కరోనా మహమ్మారి విజృంభణ సమయంలో, అనిశ్చితి వాతావరణం ఉండేదని ఆయన అన్నారు. అలాంటి పరిస్థితుల్లో కూడా భారత్ కోట్లాది పౌరులకు 'మేడ్ ఇన్ ఇండియా' వ్యాక్సిన్‌లను సరఫరా చేసిందని, వందకుపైగా దేశాలకు పంపిందని చెప్పారు. 'నేను జపాన్‌ను సందర్శించినప్పుడల్లా, మీరు ఆప్యాయత చూపిస్తున్నారు. మీలో చాలా మంది జపాన్‌లో అనేక సంవత్సరాల క్రితం స్థిరపడ్డారు. ఇక్కడి సంస్కృతిని కూడా అలవరచుకున్నారు. అయితే ఇప్పటికీ భారతీయ సంస్కృతి పట్ల మీ అంకితభావం చూస్తుంటే నాకు చాలా సంతోషంగా ఉంది' అని మోదీ ప్రవాస భారతీయులతో అన్నారు. సోమవారం ఉదయం టోక్యో చేరుకున్న మోదీకి ప్రవాస భారతీయులు ఘనస్వాగతం పలికారు. 'మోదీ మోదీ', 'వందేమాతరం', 'భారత్ మాతా కీ జై' అంటూ నినాదాలు చేశారు. వారితో కాసేపు మోదీ ముచ్చటించారు. చిన్నారులతోనూ మాట్లాడారు. వివిధ భాషల్లో స్వాగతం అని రాసిన ప్లకార్డులను చిన్నారులు పట్టుకుని మోదీకి స్వాగతం పలికారు. మరోవైపు దిగ్గజ వాణిజ్య ప్రతినిధులతో భేటీ.. అయ్యారు. టెక్స్‌టైల్స్ నుంచి ఆటోమొబైల్స్ వరకు.. అభివృద్ధి చెందుతున్న స్టార్టప్‌లకు సంబంధించి 30కి పైగా జపాన్ కంపెనీలకు చెందిన టాప్ ఎగ్జిక్యూటివ్‌లు, సీఈఓలతో ప్రధాని మోదీ సోమవారం సమావేశమయ్యారు. భారత్‌లో సులభతర వ్యాపారాన్ని మెరుగుపరచడానికి ఇటీవల చేపట్టిన సంస్కరణల గురించి జపనీస్ వ్యాపార దిగ్గజాలకు వివరించారు. సుజుకీ మోటార్ కార్ప్ ప్రెసిడెంట్ సుజుకీ మాట్లాడుతూ.. మోదీ జపాన్ పర్యటనను భారత్-జపాన్ దౌత్య సంబంధాల 70వ వార్షికోత్సవంలో ఒక ముఖ్యమైన మైలురాయిగా అభివర్ణించారు. భారత ప్రధాని మోదీ సంస్కరణలు వర్ణించలేనివని, ఆయన భారతదేశాన్ని మోడల్ ల్యాండ్‌స్కేప్‌గా మార్చే సంస్కరణలను తీసుకు వస్తున్నారని అని సుజుకీ అన్నారు. క్వాడ్ నేతల శిఖరాగ్ర సదస్సులో.. జపాన్ ప్రధాని ఫుమియో కిషిడా ఆహ్వానం మేరకు క్వాడ్ నేతల శిఖరాగ్ర సదస్సులో పాల్గొనేందుకు రెండు రోజుల పర్యటన నిమిత్తం మోదీ జపాన్ వెళ్లారు. క్వాడ్ నేతలతో విడివిడిగా కూడా ద్వైపాక్షిక సమావేశాలు నిర్వహించనున్నారు. మే 24న టోక్యోలో జరిగే క్వాడ్ సదస్సుకు మోదీతో పాటు అమెరికా అధ్యక్షుడు జో బైడెన్, జపాన్ ప్రధాని కిషిదా, ఆస్ట్రేలియా నూతన ప్రధాని ఆంటోనీ

## ఉమ్మడి జిల్లాలో ప్రశాంతంగా టెన్త్ పరీక్షలు

(మొదటి పేజి తరువాయి) పరీక్షలు జరగనున్నాయి. పరీక్షా సెంటర్ల వద్ద పోలీసులు 144 సెక్షన్ విధించారు. సీసీ కెమెరాల పర్యవేక్షణలో ప్రశ్నపత్రాలను ఓపెన్ చేస్తున్నారు. జిల్లాలోని మిర్యాలగూడ బకల్వాడ పదో తరగతి పరీక్ష కేంద్రానికి గౌతమ్ అనే విద్యార్థి అంబులెన్స్‌లో వచ్చి పరీక్షకు హాజరయ్యాడు. ఇటీవల రోడ్డు ప్రమాదం కారణంగా డాక్టర్లు గౌతమ్ కాలుకు సర్జరీ చేశారు. పదో తరగతి పరీక్షలు రాయాలన్న తపనతో ఉన్న విద్యార్థి గౌతమ్... సూర్యాపేట జిల్లా పాలకీడు మండలం సజ్జాపురం నుంచి అంబులెన్స్‌లో పరీక్షా కేంద్రానికి వచ్చాడు. విద్యార్థులను పరీక్ష కేంద్రాల్లోకి ఉదయం 8.30 గంటల నుంచి అనుమతిస్తున్నారు. పరీక్ష ప్రారంభమైన తర్వాత ఐదు నిమిషాలు ఆలస్యంగా వచ్చినవారిని కూడా అనుమతించారు. పరీక్షా కేంద్రాలకు గంటముందే చేరుకున్న విద్యార్థులను ఉపాధ్యాయులు క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతే అనుమతించారు. పరీక్షా కేంద్రాల్లో కరోనా నిబంధనలను అమలు చేస్తున్నారు.

ప్రత్యక్షంగా పరీక్షలు జరుగుతున్నాయి. దీంతో పరీక్ష కేంద్రాల వద్ద విద్యార్థుల తల్లిదండ్రుల సందడి నెలకొన్నది. రాష్ట్రవ్యాప్తంగా 2,861 కేంద్రాల్లో పరీక్షలను ఏర్పాటు చేశారు. 5,08,110 మంది రెగ్యులర్, 1,165 మంది ప్రైవేట్ కలిపి మొత్తం 5,09,275 విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నారు. విద్యార్థులను పరీక్ష కేంద్రాల్లోకి ఉదయం 8.30 గంటల నుంచి అనుమతించారు. పరీక్ష ప్రారంభమైన తర్వాత ఐదు నిమిషాలు ఆలస్యంగా వచ్చినవారిని కూడా అనుమతించారు. పరీక్షా కేంద్రాలకు గంటముందే చేరుకున్న విద్యార్థులను ఉపాధ్యాయులు క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతే అనుమతించారు. పరీక్షా కేంద్రాల్లో కరోనా నిబంధనలను అమలు చేస్తున్నారు.

## జడ్జిలపై విమర్శలు చేయడం ఫ్యాషన్‌గా మారింది

(మొదటి పేజి తరువాయి) వ్యక్తం చేసింది. మహారాష్ట్ర, ఉత్తర ప్రదేశ్‌లలో జడ్జిలను టార్గెట్ చేస్తున్న కేసులు పెరుగుతున్నాయని ఆగ్రహం వ్యక్తంచేసింది. కోర్టు ధిక్కార కేసులో ఓ అడ్వొకేట్‌కు 15 రోజుల జైలు శిక్ష విధించిన కేసులో జోక్యం చేసుకునేందుకు నిరాకరించిన జస్టిస్ డీవై చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం ఈ వ్యాఖ్యలు చేసింది. న్యాయమూర్తి ఎంత కఠినంగా వ్యవహరిస్తే అతనిపై అంత ఎక్కువ ఆరోపణలు వస్తాయని ఈ సందర్భంగా అభిప్రాయపడింది. దేశంలో జడ్జిలపై దాడులు పెరిగిపోతుండటంపై జస్టిస్ చంద్రచూడ్ ఆందోళన వ్యక్తంచేశారు. జిల్లా జడ్జిలకు కనీస భద్రత లేకుండా పోయిందని, కనీసం ఓ కానిస్టేబుల్ తో కూడా సెక్యూరిటీ కల్పించలేని పరిస్థితి ఉందని చెప్పారు. సదరు అడ్వకేట్‌కు 15రోజుల శిక్షను సమర్థించిన ధర్మాసనం..అడ్వకేట్లు కూడా చట్టం దృష్టిలో సమానమేనని అభిప్రాయపడింది. న్యాయ ప్రక్రియకు విఘాతం కలిగిస్తే వారు సైతం పరిణామాలు ఎదుర్కోకతప్పదని హెచ్చరించింది.

జనం కోసం - మన అక్షరం
అక్షర వెలుగు
www.aksharavelugu.com
తెలుగు దిన పత్రిక


# బండి సంజయ్‌పై విరుచుకుపడ్డ మేయర్ సునిల్ రావు



**కరీంనగర్, మే 23 (అక్షర వెలుగు):** సీఎం కేసిఆర్ పై బండి సంజయ్ చేసిన వాక్యలను తీవ్రంగా ఖండించిన మేయర్ సునిల్ రావు. దేశంలో రైతు వ్యతిరేక విధానాలు అవలంబిస్తూ... వ్యాపార సంస్థలకు బీజేపి పార్టీ కొమ్ముకాస్తుందని నగర మేయర్ యాదగిరి సునిల్ రావు మండిపడ్డారు. కరీంనగర్ లోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో జరిగిన మీడియా సమావేశంలో ఎంపీ బండి సంజయ్ పై ఫైర్ అయ్యారు. బండి సంజయ్ డిప్రెషన్ కు లోనై జోకర్ వేషాలు వేస్తూ... పెద్దల పట్ల సంస్కారం లేకుండా వాక్యనిస్తున్నారని మండి పడ్డారు. తెలంగాణ వచ్చుడో కేసిఆర్ సచ్చుడో అనే నినాధంతో ఉద్యమం చేసి ప్రత్యేక తెలంగాణ సాధించిన ముఖ్యమంత్రి కేసిఆర్ పై మతి భ్రమించి మాట్లాడుతున్నారని అన్నారు. టీఆర్ఎస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి కేసిఆర్ ను విమర్శిస్తే ఊరుకోమని హెచ్చరించారు. బండి సంజయ్ కేసిఆర్ పై చిసిన అసత్యపు వాక్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు మేయర్ సునిల్ రావు ప్రకటించారు. కరీంనగర్ ఎంపిగా బండి సంజయ్ ప్రజలకు చేసిందేమీ లేదని ఎన్నుకున్న నియోజకవర్గ ప్రజలకు 3 సంవత్సరాలు ధూరంగా ఉండి ఎలాంటి అభివృద్ది కార్యక్రమాలు చేపట్టింది లేదని విమర్శించారు. ఉద్యమ నేత పై బండి సంజయ్ చేసే వాక్యలు సంస్కార హీనంకు నిదర్శనం అన్నారు. ఆయన వ్యవహార శీలీని జిల్లా ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. రైతుల సంక్షేమం కోసం ఉద్యమం చేసి ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలను ఆర్థికంగా ఆదుకుంటామని గతంలోనే ముఖ్యమంత్రి కేసిఆర్ ప్రకటించారని. అది ఇప్పుడు చేసిన ప్రకటన కాదని స్పష్టం చేశారు. ఆ విషయం ఎంపీగా పనిచేస్తున్న బండి సంజయ్ కి తెలియక పోవడం అవివేకం అన్నారు. ముఖ్యమంత్రి కేసిఆర్ రైతుల పక్షపాతి అని ఆ విషయాన్ని బీజేపి పార్టీ నాయకులు గమనించాలన్నారు. 28 రాష్ట్రాల్లో రైతుల పట్ల అమితంగా ప్రేమ ఉన్న ఓకే ఒక్క ముఖ్యమంత్రి కేసిఆర్ అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో టీఆర్ఎస్ ప్రభుత్వం అందిస్తున్న 24 గంటల ఉచిత కరెంట్, రైతు బంధు, రైతు భీమా, రుణ మాఫీ, పంటలకు సాగు నీరు, సరైన గిట్టు బాటు ధర లాంటి సంక్షేమ పథకాలే ఆ మాటకు నిదర్శనం అన్నారు. రికార్డు స్థాయిలో రైతులకు 55 వేల కోట్ల రూ. రైతు బంధును అందించిన ఏకైక ప్రభుత్వం టీఆర్ఎస్ అన్నారు. రైతు భీమా పథకంతో రైతు కుటుంబాలకు ధీమాను కల్పించిన ముఖ్యమంత్రి కేసిఆర్ అన్నారు. బీజేపి పార్టీ నాయకులకు గానీ ఎంపి బండి సంజయ్ గానీ ఇవేవి తెలియవని... అంతా అవివేకులన్నారు. రైతు వ్యతిరేక పార్టీ బీజేపి పార్టీ అని... గుజరాతి వ్యాపారస్థులకు కొమ్ము కాసే పార్టీ అని విమర్శించారు. మోడీ సర్కాస్ దేశంలో ఉన్న సంపదనంతా గుజరాతీలకు దోచి పెడుతుందనడంలో అతిశయోక్తి లేదన్నారు. రైతుల పంటను కొనమని బీజేపి ప్రభుత్వం కొర్రి పెట్టినా... రైతులు నష్టపోవద్దని ముఖ్యమంత్రి కేస్ఆర్ రాష్ట్రంలో ధాన్యం కొనుగోలు చేస్తున్నారని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 8 సంవత్సరాల కాలంగా ఎప్పుడు కూడ పెట్రోల్, డీజిల్, గ్యాస్ పై వ్యాట్ పెంచలేదని తేల్చిచెప్పారు. గత కాంగ్రెస్ ప్రభుత్వంలో ఉన్న సెస్ ను మాత్రమే ఇప్పటికి అమలు చేస్తుందని స్పష్టం చేశారు. కనీసం ఈ విషయ పరిజ్ఞానం కూడ బండి సంజయ్ కి లేదన్నారు. బీజేపి ప్రభుత్వం దేశ వ్యాప్తంగా విపరీతంగా వ్యాట్ పెంచీ... అన్నిటి ధరలు పెంచి కంటి తుడుపు చర్యగా పెంట్రోల్ పై 9, డిజిల్ పై 7 రూ. తగ్గించిందని బీజేపి ప్రభుత్వం విర్రవీగుతుందని విమర్శించారు. బీజేపి ప్రభుత్వం అవలంబిస్తున్న ద్వంద నీతిని ప్రజలు అర్థం చేస్కోవాలన్నారు. దేశానికి సరైన దశ దిశా ఉండాలని... ప్రజా స్వామ్యం రక్షించబడాలనే ఉద్దేశంతో సీఎం కేసిఆర్ దేశంలోని ముఖ్య నాయకులను కలిసి మాట్లాడుతున్నారని తెలిపారు. మోడీ నాయకత్వంలో నడుస్తున్న నిరంకుశ పాలనకు సీఎం కేసిఆర్ వ్యతిరేక పోరాటం మొదలు పెట్టారని తెలిపారు. సీఎం డిల్లీ పర్యటనలు చూసీ బీజేపి నాయకులు వారి పీఠాలు కదులుతున్నాయనే భయంతో పిచ్చి మాటలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వ ఇస్తున్న సంక్షేమ పథకాల్లో బీజేపి ప్రభుత్వం వాటా పెద్దగా ఉంటదని ప్రగల్భాలు పల్కడానికి తప్ప దేనికి పనికిరారని నిప్పులు చెరిగారు. రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న ఆసరా పెన్షన్ లో సంవత్సరానికి 12 వేల కోట్ల రూ. ఖర్చు చేస్తుంటే... కేంద్ర ప్రభుత్వం వాటా కేవలం 240 కోట్ల రూ. మాత్రమే అని ఎద్దేవ చేశారు. బండి సంజయ్ ఈ విషయాన్ని గమనించాలి...? ఎక్కడ పడితే అక్కడా అసత్యాలు, అబద్దాలతో వారి ప్రభుత్వం గురించి గొప్పలు చెబుతారు. 240 కోట్ల అంటే మీ ప్రభుత్వం వాట ఎంతనో బండి సంజయ్ ప్రజలకు స్పష్టంగా చేప్పారని ప్రశ్నించారు. ఇప్పటి వరకు రాష్ట్రంలో 11 లక్షల కుంటుంబాలకు కళ్యాణ లక్ష్మీ, షాదీముభారక్ అందించిన గనత తెలంగాణ ప్రభుత్వందన్నారు. బీజేపి నాయకులు బండి సంజయ్ అబద్దాలు, అసత్యాలు చెప్పి ప్రజలను తప్పుదోవ పట్టించడం మానుకోవాలన్నారు. టీఆర్ఎస్ నేతలు, ముఖ్యమంత్రి కేసిఆర్ పై పిచ్చి వాక్యలు చేస్తే ఊరుకోమని హెచ్చరించారు. ఈ మీడియా సమావేశంలో టీఆర్ఎస్ కార్పోరేటర్లు కంసాల శ్రీనివాస్, బందారి వేణు, వాల రమణరావు, తోట రాములు, దిండిగాల మహేష్, టీఆర్ఎస్ నేతలు నక్క కృష్ణ, సల్ల రవీంధర్, వంగల పవన్, ఖరీం, ఎడ్ల అశోక్, ఉయ్యాల శ్రీనివాస్, కోల ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు

# అక్రమ కేసులన్నింటిని న్యాయపరంగా ఎదుర్కొంటాం..

పోలీసులు అధికార పార్టీకి తొత్తులుగా మారవద్దు

బిజెపి రాష్ట లీగల్ సెల్ కన్వీనర్ రవీంద్రవిశ్వనాథ్



**కరీంనగర్, మే 23 (అక్షర వెలుగు):** భారతీయ జనతా పార్టీ కార్యకర్తలపై, నాయకులపై పోలీసులు అక్రమంగా బనాయించిన కేసులన్నింటిని న్యాయపరంగా ఎదుర్కోవటానికి ఎల్లవేళలా సిద్ధంగా ఉంటామని బిజెపి రాష్ట్ర లీగల్ సెల్ కన్వీనర్, న్యాయవాది రవీంద్ర విశ్వనాథ్ పేర్కొన్నారు.రాష్ట్రం లోని బిజెపి కార్యకర్తలపై టీఆర్ఎస్ ప్రభుత్వం అక్రమంగా బనాయించిన కేసులన్నింటిని పరిష్కరించె క్రమంలో రాష్ట్ర శాఖ సూచనల మేరకు రాష్ట్ర లీగల్ సెల్ కమిటీ సభ్యులు సోమవారం కరీంనగర్ జిల్లా లో సమావేశం అయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపి ని రాజకీయంగా ఎదుర్కోలేని టీఆర్ఎస్ ప్రభుత్వం అధికార దుర్వినియోగం చేస్తూ, పోలీస్ శాఖను అడ్డుపెట్టుకొని బిజెపి కార్యకర్తలపై కేసులు పెట్టిస్తున్నదని ఆరోపించారు.అక్రమంగా కేసులు పెట్టిస్తూ కార్యకర్తలను భయపెట్టే ప్రయత్నం చేస్తున్నదని అన్నారు. ఎటువంటి కేసులు పెట్టినా కార్యకర్తలు బయపడవద్దని సూచించారు. కేసులను ఎదుర్కోవడానికి ఉన్నత న్యాయస్థానాలను, అవసరమైతే మానవ హక్కుల కమీషన్ ను కూడా ఆశ్రయిస్తామని తెలిపారు. రాష్ట్రంలో పోలీసుల పరిస్థితి కూడా చాలా దారుణంగా తయారయ్యిందని అన్నారు. అధికార పార్టీ ఒత్తిడికి తలొగ్గి కేసులు బనాయిస్తే వారిపై కూడా చట్టపరమైన చర్యలు తీసుకునేందుకు లీగల్ సెల్ సిద్ధంగా ఉంటుందని పేర్కొన్నారు. పార్టీలకు అధికారం శాశ్వతం కాదని గతంలో టీడిపి, కాంగ్రెస్, ఇప్పుడు టీఆర్ఎస్ అధికారంలో ఉందని రేపు రాబోయే రోజుల్లో బిజెపి అధికారం లోకి వస్తుందనే విషయాన్ని పోలీసులు గుర్తుంచుకోవాలని అన్నారు.రాష్ట్రంలో అధికారంలోకి రావడానికి శాయశక్తులా కృషి చేస్తూ ప్రజల సమస్యలకోసం పోరాడుతున్న కార్యకర్తలు బయపడకుండా పోరాడాలని సూచించారు. మీ వెంట లీగల్ సెల్ న్యాయవాదులు సిద్ధంగా ఉంటామని భరోసా ఇస్తున్నట్లు పేర్కొన్నారు.ఈ సమావేశంలో లీగల్ సెల్ కరీంనగర్ జిల్లా కన్వీనర్ కటకం శ్రవణ్ కుమార్, కో కన్వీనర్ కొలిపాక చంద్రమౌళి, సిరిసిల్ల జిల్లా కన్వీనర్ వి. మారుతి, జగిత్యాల జిల్లా కన్వీనర్ బెజ్జారపు ప్రవీణ్ కుమార్,తిమ్మాపూర్ మండల అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారి, సిరిసిల్ల పట్టణ అధ్యక్షులు అన్నల్ దాస్ వేణు, సీనియర్ న్యాయవాదులు రామగిరి శ్రీనివాస్,బండారి శ్రీనివాస్,ఉప్పుల మునీష్,కచ్చు సంపత్,పస్తం ఆంజనేయులు, డి అనిల్ కుమార్, కే. వంశీ కృష్ణ, పి జానయ్య,ఎల్ వి రమణ గౌడ్, వి శరత్ రెడ్డి, ఎం సత్యం తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూములను గుర్తించి.. వాటిని అమ్మి.. 500 కోట్లు రాబడి వచ్చేలా కలెక్టర్లకు టార్గెట్ పెట్టడం శోచనీయం

ఇంతటి దిక్కుమాలిన సర్కార్ ను నేనెప్పుడూ చూడలేదు

రాజీవ్ స్వగృహ బాధితులకు అండగా ఉంటా..

ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి డిమాండ్



**కరీంనగర్, మే 23 (అక్షర వెలుగు):** ధనిక రాష్ట్రమైన తెలంగాణ లో 32 జిల్లాల్లో ప్రభుత్వ భూములను గుర్తించి.. వాటిని వేలం పాట ద్వారా విక్రయించి, 500 కోట్ల రూపాయలను ఆదాయం తేవాలని ప్రతి కలెక్టర్ కు టార్గెట్ పెట్టడం శోచనీయమని రాష్ట్ర ప్రభుత్వం తీరు గర్హనీయమని కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తంచేశారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన దీక్ష చేస్తున్న రాజీవ్ స్వగృహ అర్జీదారుల చారిటీ, సంక్షేమ సంఘ సభ్యులను కలిసి మద్దతు తెలిపారు. రాజీవ్ స్వగృహ బాధితులకు అండగా ఉంటామని చెప్పారు. కరీంనగర్ జిల్లాలో అమ్మేందుకు ఎలాంటి ప్రభుత్వ భూములు లేకుంటే, రాజీవ్ స్వగృహ ప్లాట్లను ఎంపిక చేయడం హాస్యాస్పదంగా ఉందని, ప్రజల డబ్బులతో ప్రభుత్వ భూమిని ప్రభుత్వ మే స్వాధీనం చేసుకుని, ప్రభుత్వం డబ్బులు కట్టిన వాళ్ళను వదిలిపెట్టి, రియల్టర్లకు అమ్మేందుకు సిద్ధమవడం సిగ్గుచేటన్నారు. రాజీవ్ స్వగృహ బాధితులకు మాత్రమే ప్లాట్లు మొదటి ప్రాధాన్యత గా ఇవ్వాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం 2007 లో అందరికి అందుబాటులో నివేశన గృహం అనే నినాదంతో, మార్కెట్ రేట్ కంటే 25% తక్కువ ధర లో ఇల్లు నిర్మించి ఇవ్వాలనే సంకల్పం తో రాజీవ్ స్వగృహ పథకాన్ని ప్రారంభించిందన్నారు. నాటి దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి పిలుపునకు స్పందన గా కరీంనగర్ కార్పొరేషన్ పరిధిలో 7524 అర్జీలు వచ్చినవని.. దరఖాస్తు కు రూ. 250 చొప్పున మరియు డిపాజిట్ రూ. 5000.00 చొప్పున మొత్తం రూ. 4కోట్లు ఆదాయం వచ్చిందన్నారు. అందులో నుండి రూ 2కోట్లు వెచ్చించి తిమ్మాపూర్ మండలం రామకృష్ణ కాలనీలో 66.00 ఎకరాలు భూమి సేకరించారన్నారు. 23 ఎకరాలు ప్రభుత్వ భూమి ఉందని, మొత్తం 89.00 ఎకరాలు లే అవుట్ చేసారన్నారు. కానీ మార్కెట్ రేట్ కరీంనగర్ పట్టణం లోని రేట్ కంటే ఎక్కువ ఫిక్స్ చేసారని.. అసలు స్కీమ్ ఉద్దేశం బహిరంగ మార్కెట్ రేట్ కంటే 25% తక్కువ ఉండాలి.. కానీ ప్రభుత్వం పెట్టేది కరీంనగర్ పట్టణం కంటే ఎక్కువ రేట్ వుందని మండిపడ్డారు. 15 సంవత్సరాలనుండి సమస్య పెండింగ్ పెట్టి, ఇపుడు బహిరంగ వేలం అనడం విడ్డురా మన్నారు. జిల్లా కలెక్టర్ తక్షణమే పునరాలోచించాలని..వేలాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, రాజీవ్ స్వగృహ బాధితుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఈశ్వరయ్య, సమద్ నవాబ్, గుండాటి శ్రీనివాస్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# పి.హెచ్.సి స్థాయిలో సాధారణ రోగులకు ఆరోగ్యశ్రీ సేవలు




**సిద్దిపేట్, 23 మే (అక్షర వెలుగు):** పి.హెచ్.సి స్థాయిలో సాధారణ రోగులకు ఆరోగ్యశ్రీ సేవలు అందేలా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు పని చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ముజామిల్ ఖాన్ అన్నారు. సోమవారం ఐడిఓసి మీటింగ్ హాల్ లో ప్రాథమిక ఆరోగ్య కేంద్ర డాక్టర్ల శిక్షణ తరగతులు సమావేశానికి ముఖ్యఅతిథిగా అదనపు కలెక్టర్ కలెక్టర్ పాల్గొన్నారు. ఇట్టి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మాట్లాడుతూ గత మూడు సంవత్సరాల నుండి కరోనా సమయంలో మీరు చేసిన సేవలు ప్రతి ఒక్కరికి అర్థమయ్యేలాగ ఉంది. మీ వాల్యూ అందరికీ అర్థమైంది. ప్రతి ఒక్కరికి మీరు ప్రతి ఇంటికి తిరిగి వైద్యం చేయడం జరిగింది. మీ వల్ల అందరూ ధైర్యాన్ని, మనోబలాన్ని పొందారని అన్నారు.మీ దగ్గరికి రానీ వాళ్లకు సైతం మీ సేవలు అందేలా చర్యలు తీసుకోవాలి ప్రతి పేదవాని రూపాయి వృధా కాకుండా మేమున్నామని భరోసా వాళ్లకు అందించాలన్నారు. పి.హెచ్.సి స్థాయిలో రాజీవ్ ఆరోగ్యశ్రీ సేవలను అందిస్తూ పేదవాళ్లు ఎక్కువ మొత్తంలో ఆరోగ్యశ్రీని వాడుకునేలా చూడాలని అన్నారు. ఇప్పటికే మీరు చేసిన సేవలు చాలా గొప్పవి. ఇంకా మారు మూల గ్రామాల్లో సైతం ఈ ఆరోగ్య శ్రీ అనేది మన కోసం మన బాగు కోసం పైసా ఖర్చు లేకుండా మన ఆరోగ్యం మంచి చేసుకోవడానికి రూపొందించిందే అని ఈ పథకం గురించి తెలియజేయాలి అప్పుడే ఆరోగ్యశ్రీ లక్ష్యం నెరవేరుతుంది అది ఓన్లీ మీ వల్లేనే సాధ్యమని అన్నారు. కొంత మంది ఇప్పటికీ కూడా పి హెచ్ సి సెంటర్లలో ఇచ్చే మందులు మంచివా కాదా అనే దోరణీలో ఉన్నారు. అప్పుడు వాళ్లు సంపాదించిన దాంట్లో అధిక మొత్తంలో వైద్యానికి ఖర్చు చేస్తారు. ఇలాంటి వాళ్ల డబ్బులు వృధా కాకుండా వాళ్లను సైతం భరోసా ఇస్తూ పి హెచ్ సి సెంటర్లకు తీసుకురాగలగాలి. వాళ్లకు నమ్మకాన్ని కలిగించాలి ఆరోగ్యశ్రీ పథకం మనది అని వాళ్ళ ద్వారానే తెలిపేలా వాళ్లను మోటివేట్ చేయాలని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో డిఎంహెచ్ ఓ డా.కాశీనాథ్, రాష్ట్ర ఆరోగ్యశ్రీ జనరల్ మేనేజర్ దయానంద్, డిస్టిక్ కో ఆర్డినేటర్ అనిల్ కుమార్ మరియు జిల్లాలోని అన్ని పి.హెచ్.సి మెడికల్ ఆఫీసర్ పాల్గొన్నారు. అనంతరం డిఎంఅండ్హెచ్ఓ డాక్టర్. కాశీనాథ్ పిహెచ్సి డాక్టర్ లతో మాట్లాడుతూ ప్రతి పీహెచ్సీ పరిధిలో ఓపిలను పెంచాలని, ప్రైవేట్ ఆస్పత్రులకు బదులుగా ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ప్రసవాల్లో చేయించుకునేలా చూడాలని అన్నారు. కంటి సమస్యతో బాధపడుతున్న రోగులను గుర్తించాలని అన్నారు. ప్రతి ఆసుపత్రి ఆవరణ పరిశుభ్రంగా ఉండేలా స్థానిక పంచాయతీ అధికారులతో సమన్వయం చేసుకోవాలని అన్నారు. పీహెచ్సీలలో అందుబాటులో ఉన్న అన్ని రకాల వైద్య పరికరాలను ప్రజల వైద్య సేవల కోసం ఉపయోగించాలని ఏమైనా అదనంగా అవసరమైతే అధికారుల దృష్టికి తీసుకురావాలని అన్నారు.

# కోమటిరెడ్డి వెంకట్ రెడ్డికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన మర్రి నిరంజన్ రెడ్డి



**ఇబ్రహీంపట్నం, మే 23 (అక్షర వెలుగు):** భువనగిరి పార్లమెంట్ సభ్యులు తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం తన మంత్రి పదవిని తృణప్రాయంగా వదిలేసిన నాయకుడు భువనగిరి పార్లమెంట్ సభ్యులు తెలంగాణ కాంగ్రెస్ పార్టీ స్టార్ క్యాంపెయినర్ కోమటిరెడ్డి వెంకట రెడ్డికి జన్మదినం సందర్భంగా ఈ రోజు ఔటర్ రింగ్ రోడ్డు వద్ద ఇబ్రహీంపట్నం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్రి నిరంజన్ రెడ్డి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు . ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుండ్ల పల్లి ధనరాజ్ గౌడ్, కౌన్సిలర్లు కామండ్ల యాదగిరి,కాకు మాను సునీల్ కుమార్,పల్లె రజినీకాంత్ గౌడ్,మర్రి నవీన్ రెడ్డి, ఎం ఎన్ ఆర్ యువసేన ప్రెసిడెంట్ కమలాకర్ రెడ్డి,ప్రదీప్ రెడ్డి,మనోజ్ రెడ్డి,నర్సింగ్ శేకర్ గౌడ్, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు చరణ్ ముదిరాజ్, ఆర్ కే ప్రవీణ్ , జాల మహేష్ వివిధ మండలాల ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు ,కార్యకర్తలు అభిమానులు, ఎం ఎన్ ఆర్ యువసేన టీం సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# దేవుడిని దోచుకునే రకం కల్వకుంట్ల కుటుంబానిది

(మొదటి పేజీ తరువాయి) నింపుకున్నారని ఆరోపించారు. హిందువులకు చేసిన అన్యాయానికి కల్వకుంట్ల కుటుంబంతో క్షమాపణ చెప్పించాల్సిన బాధ్యత హిందు సమాజంపై ఉందన్నారు. భైంసా, బోధన్ లాంటి ప్రాంతాల నుంచి హిందువులను తరిమేసి... రోహింగ్యాలకు పాస్ పోర్టులు, ఆధార్ కార్డులు ఇచ్చే పరిస్థితి ప్రస్తుతం తెలంగాణాలో ఉందన్నారు. కవిత భజన చూస్తే..చూసినోడికి జీర్ణం అవుతలేదన్నారు. దసరా పండక్కి దావత్ ఇవ్వని నేతలు..రంజాన్‌కు మాత్రం ఇఫ్తార్ ఇస్తారని విమర్శించారు. శివాజీ విగ్రహం పెడితే అడ్డుకుంటూ..కేసులు పెడుతున్నారని ఆరోపించారు. సీఎం కేసీఆర్ ప్రభుత్వంలో హిందువులకు రక్షణ లేదన్నారు. భైంసాలో అనేక మంది హిందువులపై దాడులు జరిగినా.. ఎమ్మెల్సీ కవిత కనీసం పరామర్శించలేదు..పట్టించుకోలేదన్నారు. అలాంటి కల్వకుంట్ల కవిత..ఇవాళ శ్రీరాముడి జపం చేస్తుందన్నారని చెప్పారు. అది బీజేపీ వల్లే సాధ్యమైందన్నారు.

# కులవృత్తులను ప్రోత్సహించేలా అనేక కార్యక్రమాలు

గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయాలన్నదే లక్ష్యం

మంత్రి హరీష్ రావు వెల్లడి



**హైదరాబాద్, మే 23 (అక్షర వెలుగు):** గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయాలనే ఆలోచనతో ప్రభుత్వం కులవృత్తులను ప్రోత్సహించేలా అనేక కార్యక్రమాలు అమలు చేస్తుందని ఆర్థిక శాఖ మంత్రి హరీశ్ రావు తెలిపారు. సోమవారం మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి కేంద్రంలో రాష్ట్ర పశు సంవర్ధక పాడి పరిశ్రమ మత్స్యశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కార్యక్రమాలు, పథకాల అమలు పై హరీశ్ రావు మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్‌తో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత చేతి వృత్తులపై ఆధారపడి జీవిస్తున్న లక్షలాదిమంది ప్రజల అభ్యున్నతి కోసం అమలు చేస్తున్న పథకాలైన ఉచిత చేప పిల్లల పంపిణీ, సబ్సిడీపై గొర్రెల యూనిట్ల పంపిణీ, పాడి పశువుల పంపిణీ తదితర పథకాల పై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ పథకాలను మరింత వేగవంతంగా అమలు చేయడానికి తగిన సూచనలు, సలహాలు అందజేశారు. అంతేకాకుండా పశు వైద్యశాలల ఆధునీకరణ, నూతన పశు వైద్యశాలల నిర్మాణం, రావిర్యాలలో నిర్మిస్తున్న మెగా డెయిరీ నిర్మాణ పనుల పురోగతి పై సమీక్షించారు. ఈ సంవత్సరం రాష్ట్రంలో ఉన్న అన్ని నీటి వనరులలో చేప పిల్లలు, రొయ్య పిల్లల విడుదలపై కూడా సమీక్ష నిర్వహించారు. సమావేశంలో ఆర్థిక శాఖ కార్యదర్శి రోనాల్డ్ రోస్, పశుసంవర్ధక శాఖ స్పెషల్ చీఫ్ సెక్రెటరీ అధార్ సిన్హామత్స్య శాఖ కమిషనర్ లచ్చిరాం భూక్యా, పశుసంవర్ధక శాఖ డైరెక్టర్ రాంచందర్, డెయిరీ

# గోదావరి డెల్టా ప్రయోజనాలకు విఘాతం

పోలవరం డెడ్ స్టోరేజీ నుంచి ఎత్తిపోతలు

అభ్యంతరం వ్యక్తం చేస్తూ బోర్టుకు ఇఎన్‌సి లేఖ



**హైదరాబాద్, మే 23 (అక్షర వెలుగు):** గోదావరి డెల్టా ప్రయోజనాలకు విఘాతం కలుగుతుందని అభ్యంతరం వ్యక్తం చేస్తూ గోదావరి నదీ యాజమాన్య బోర్డుకు ప్రభుత్వం లేఖ రాసింది. పోలవరంపై ఏపీ ప్రతిపాదించిన ఎత్తిపోతల పథకంపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ జీఆర్‌ఎంబీ ఛైర్మన్‌కు ఈఎన్సీ మురళీధర్ లేఖ రాశారు. పోలవరం డెడ్ స్టోరేజ్ నుంచి నీటి ఎత్తిపోతల సబబు కాదని లేఖలో ఈఎన్‌సీ పేర్కొన్నారు. తద్వారా గోదావరి డెల్టా ప్రయోజనాలకు విఘాతం కలుగుతుందని అభ్యంతరం వ్యక్తం చేశారు.తెలంగాణ ప్రాజెక్టులపై ఏపీ ప్రభుత్వం అభ్యంతరాలు చెప్తోందన్న ఈఎన్‌సీ.. తెలంగాణ ప్రాజెక్టులపై అభ్యంతరం చెప్తున్న ఏపీలో కొత్త ప్రాజెక్టులేంటని అన్నారు. దీనిపై గోదావరి యాజమాన్య బోర్డు జోక్యం చేసుకోవాలని లేఖలో కోరారు. ఏపీ విభజన చట్టానికి అనుగుణంగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు గోదావరి నదీయాజమాన్య బోర్డుకు తెలంగాణ ప్రభుత్వం సోమవారం లేఖ రాసింది. పోలవరంపై ఏపీ ప్రతిపాదించిన ఎత్తిపోతల పథకంపై అభ్యంతరం తెలుపుతూ జీఆర్‌ఎంబీ ఛైర్మన్‌కు ఈఎన్‌సీ మురళీధర్ లేఖ రాశారు. పోలవరం డెడ్‌స్టోరోజ్ నుంచి నీటి ఎత్తిపోతల సబబుకాదని తెలిపారు. ఏపీ విభజన చట్టానికి అనుగుణంగా చర్యలు తీసుకోవాలని ఈఎన్‌సీ కోరారు.

# రాజ్యసభకు గాయత్రి రవి ఎన్నిక ఏకగ్రీవం

ముగిసిన నామినేషన్ల ఉపసంహరణ గడువు



**హైదరాబాద్, మే 23 (అక్షర వెలుగు):** రాజ్యసభ సభ్యుడిగా తెరాస అభ్యర్థి గాయత్రి రవి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సోమవారం నామినేషన్ల ఉపసంహరణ గడువు ముగిసింది. ఉపఎన్నిక బరిలో వద్దిరాజు రవిచంద్ర మాత్రమే మిగలడంతో ఆయన ఎన్నిక ఏకగ్రీవమైంది. ఈ మేరకు రిటర్నింగ్ అధికారి నుంచి గాయత్రి రవి ఎన్నికపత్రం స్వీకరించారు. ప్రస్తుతం ఎమ్మెల్సీగా ఉన్న బండా ప్రకాశ్ రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేయడంతో.. ఖాళీ అయిన స్థానానికి జరిగిన ఉపఎన్నికకు రవిచంద్ర ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గాయత్రి రవి 2024 ఏప్రిల్ వరకు రెండేళ్లు రాజ్యసభ సభ్యుడిగా కొనసాగనున్నారు. మిగతా రెండు రాజ్యసభ స్థానాలకు మంగళవారం నోటిఫికేషన్ విడుదల కానుంది. డీఎస్, లక్ష్మీకాంతరావు స్థానంలో రాజ్యసభ స్థానాల ఉప ఎన్నికకు ఈనెల 24 నుంచి 31 వరకు నామినేషన్ల దాఖలు పక్రియ కొనసాగనుంది. తెరాస అభ్యర్థులుగా పార్థసారథి రెడ్డి, దామోదర్ రావు ఈ నెల 25న నామినేషన్ వేయనున్నారు. కేసీఆర్‌కు సన్నిహితులైన పార్థసారథి రెడ్డి, దామోదర్ రావు పేర్లను గతంలోనూ రాజ్యసభ, ఎమ్మెల్సీలకు పరిశీలించినప్పటికీ.. వివిధ సమీకరణల వల్ల అవకాశం ఇవ్వలేదు. ఒకేసారి ముగ్గురు అభ్యర్థుల పేర్లను ప్రకటించిన సీఎం కేసీఆర్... అభ్యర్థుల ఖరారుపై కొన్ని రోజులుగా ముమ్మర కసరత్తు చేశారు. మూడుస్థానాల కోసం సుమారు పది మందికి పైగా ఆశించినా... చివరకు వీరివైపే మొగ్గుచూపారు.

# ప్రారంభమైన పదవ తరగతి పరీక్షలు

**నాగార్జునసాగర్, మే 23(అక్షర వెలుగు):** పదవ తరగతి వార్షిక పరీక్షలు నాగార్జున సాగర్ లో రెండు సెంటర్లలు లో సోమవారము ప్రారంభమయ్యాయి. హిల్ కాలనీ సెయింట్ జోసెఫ్ పాఠశాల నూట తొంబై తొమ్మిది మంది విద్యార్థులు, జూనియర్ కళాశాల యందు 158 మంది విద్యార్థులు ఈ పరీక్షకు హాజరు కావాల్సి ఉండగా నలుగురు విద్యార్థులు గైర్హాజర్ అయినట్లు విద్యాధికారులు తెలిపారు. పరీక్షలు ప్రశాంతంగా జరుగుతున్నట్లు వారు తెలిపారు.




# చలన చిత్రం

## ఎఫ్-3లో కామెడీతో పాటు సందేశం

### వెల్లడించిన దర్శకుడు అనిల్ రావిపూడి




హిట్టయిన సినిమాకు సీక్వెల్ తెరకెక్కుతుంది అంటే ప్రేక్షకులలో ఆ చిత్రంపై తారా స్థాయిలో అంచనాలుంటాయి. టాలీవుడ్‌లో ఇలా సీక్వెల్‌గా తెరకెక్కిన సినిమాలు ఎన్నో ఉన్నాయి. అయితే అలా తెరకెక్కిన సీక్వెల్ సినిమాలు విజయాలు సాధించినవి చాలా తక్కువే అని చెప్పాలి. ఈ క్రమంలో ఒరిజినల్ కంటే సీక్వెల్ మరింత భారీ విజయం సాధిస్తుందని 'ఎఫ్-3' బృందం గట్టి నమ్మకంతో ఉన్నారట. సంక్రాంతి కానుకగా 2019లో వచ్చిన 'ఎఫ్-2' ఎంతటి భారీ విజయాన్ని సాధించిందో తెలిసిందే. మూడేళ్ళ తర్వాత ఈ చిత్రానికి సీక్వెల్ తెరకెక్కింది. ఈ సారి డబుల్ ఎంటర్‌టైమెంట్‌తో ఎఫ్3 చిత్రం ప్రేక్షకుల ముందుకు రానున్నట్లు చిత్రబృందం తెలిపింది. వెంకటేష్, వరుణ్ తేజ్ ప్రధాన పాత్రల్లో నటించిన ఈ చిత్రానికి అనిల్ రావిపూడి దర్శకత్వం వహించాడు. ఇప్పటికే చిత్ర నుంచి విడుదలైన ప్రచార చిత్రాలు, పాటలు ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకున్నాయి. అవుట్ అండ్ అవుట్ కామెడీగా తెరకెక్కిన ఈ చిత్రం ఈ నెల 27న విడుదల కానుంది. ఈ క్రమంలో చిత్రబృందం ప్రమోషన్లను ప్రారంభించింది. ఈ ప్రమోషన్లలో చిత్రం గురించి పలు ఆసక్తికర విషయాలను వెల్లడిస్తూ ప్రేక్షకులలో మరింత ఆసక్తిని పెంచుతున్నారు. అయితే ఈ చిత్రంలో హాస్యమే కాకుండా ఒక చిన్న కంటెంట్ కూడా ఉండనున్నట్లు మేకర్స్ వెల్లడించారు. మనీ అనేది మనిషిని ఎలా ఇన్‌ఫ్లుయెన్స్ చేస్తుందో, దాన్ని మనం ఎలా కంట్రోల్ చేయాలి అనే మెసేజ్ కూడా ఈచిత్రంలో ఉండనున్నట్లు దర్శకుడు అనిల్ రావిపూడి పేర్కొన్నాడు. శ్రీ వెంకటేశ్వరా క్రియేషన్స్ పతాకంపై దిల్‌రాజు, శిరీష్‌లు ఈ చిత్రాన్ని నిర్మించిన ఈ చిత్రంలో తమన్నా, మెహరీన్‌లు కథానాయికలుగా నటించారు. సునీల్, సోనాల్‌చౌహన్‌లు కీలకపాత్రల్లో నటించారు. దేవీ శ్రీ ప్రసాద్ సంగీతం అందించిన ఈ చిత్రంలో పూజా హెగ్డే ఓ స్పెషల్ సాంగ్‌లో నర్తించింది. నిజానికి ఈ చిత్రం గతంలోనే విడుదల కావాల్సింది. కానీ కొన్ని కారణాల వల్ల వాయిదా పడింది. ఇక ఇటీవలే ఈ చిత్ర ప్రీ రిలీజ్ వేడుక ఘనంగా జరిగిన విషయం తెలిసిందే.

## మహేశ్‌తో త్రివిక్రమ్ సినిమా

### అర్జునుడు టైటిల్‌ను పరిశీలిస్తున్నట్లు సమాచారం



సూపర్ స్టార్ మహేశ్‌బాబు ఇటీవల 'సర్కారువారి పాట' చిత్రంతో మంచి సక్సెస్ సొంతం చేసుకున్న సంగతి తెలిసిందే. ఇక తదుపరిగా మహేశ్ నటించబోయే సినిమాపైనే ఉంది అందరి దృష్టి. ఈ సినిమాకి మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ దర్శకత్వం వహిస్తున్న సంగతి తెలిసిందే. ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ జూలై నుంచి ప్రారంభం కానున్నట్టు తెలుస్తోంది. ఎప్పుడో లాంఛ్ అయిన ఈ సినిమాకి ప్రస్తుతం స్క్రిప్ట్ లాక్ చేసే పనిలో త్రివిక్రమ్ ఉన్నట్టు సమాచారం. ఇదిలా ఉంటే.. ఈ సినిమాకి డిఫరెంట్ టైటిల్ పెట్టే ఆలోచనలో త్రివిక్రమ్ ఉన్నట్టు తెలుస్తోంది. తాజా సమాచారం ప్రకారం దీనికి 'అర్జునుడు' అనే క్యాచీ టైటిల్‌ను అనుకుంటున్నారట. త్రివిక్రమ్‌కు 'అ' అనే అక్షరం సెంటిమెంట్ ఉన్న సంగతి తెలిసిందే. 'అతడు, అత్తారింటికి దారేది, అఆ, అరవింద సమేత వీరరాఘవ, అల వైకుంఠపురములో, లాంటి సినిమాలన్నీ ఈ సెంటిమెంట్‌తోనే బ్లాక్ బస్టర్ హిట్స్ అవడంతో పాటు హైయస్ట్ కలెక్షన్స్ రాబట్టాయి.



## ప్రియుడి గురించి దాచాలనుకోవడం లేదు

### జాకీ గురించి వెల్లడించిన రకుల్ ప్రీత్‌సింగ్



ఫిట్‌నెస్ ఫ్రీక్ రకుల్‌ప్రీత్‌సింగ్ తన ప్రియుడు జాకీ భగ్నానీ గురించి ఆసక్తికర విషయాలు చెప్పుకొచ్చారు. ప్రియుడితో తన బంధాన్ని రహస్యంగా ఉంచాలనుకోవడం లేదని చెప్పారు. గత ఏడాది పుట్టినరోజు సందర్భంగా తన ప్రియుడు జాకీని పరిచయం చేశారు రకుల్. ఇద్దరు టూర్‌లకు వెళ్లిన ఫొటోలు షేర్ చేసి వారి బంధం గురించి తెలిపారు. అప్పటి నుంచి అభిమానులు వీరిద్దరు ఎప్పుడు ఒకటవుతారా అని ఎదురుచూస్తున్నారు. తాజా ఇంటర్వ్యూలో రకుల్ మాట్లాడుతూ 'మన జీవితాల్లో తల్లిదండ్రులు, ఫ్రెండ్స్, అన్నదమ్ములు, అక్క చెల్లెళ్లు ఎలాగైతే ఉంటారో.. వ్యక్తిగత జీవితం కోసం మనకంటూ ఓ వ్యక్తి ఉంటారు. నాకు జాకీ అలాంటి వ్యక్తి. మేమిద్దరం మంచి స్నేహితులం. మా అభిరుచులు, విధానాలు కలవడంతో ప్రేమలో పడ్డాం. మేము రిలేషన్‌లో ఉన్నాం అని గమనించగానే ఈ విషయాన్ని బయట ప్రపంచానికి తెలియజేయాలనుకున్నాం. అందుకు కారణం లేకపోలేదు. మేం మా విషయాన్ని గోప్యంగా ఉంచితే మాపై రోజూ వార్తలు వస్తాయి. అసత్య ప్రచారాలతో మనసుకు ప్రశాంతత ఉండదు. మా వ్యక్తిగత జీవితం గురించి కన్నా మేం చేసే వర్క్ గురించి అందరూ మాట్లాడుకోవాలి. నేను సెలబ్రిటీని కావడంతో అందరూ మాపైనే దృష్టి పెడతారు. నేను న్యూస్ కాకూడదు అనుకునే రిలేషన్‌లో ఉన్న విషయాన్ని దాచుకోకుండా బయటకు చెప్పేశా' అని రకుల్ చెప్పారు. ప్రస్తుతం ఆమె చేతిలో నాలుగు హిందీ చిత్రాలు, రెండు తమిళ చిత్రాలు ఉన్నాయి. 'కొండపొలం' తర్వాత తెలుగులో మరో చిత్రం రాలేదు.

## అఖండతో బాలయ్యలో ఫుల్ జోష్

### చిలకలూరిపేట థియేటర్‌లో 175 రోజులు పూర్తి




గత కొంత కాలంగా వరుస ఫ్లాప్‌లతో సతమతవుతున్న బాలకృష్ణకు 'అఖండ' మంచి విజయాన్ని అందివ్వడంతో పాటు..మళ్లీ ఉత్తేజాన్ని తెచ్చిపెట్టింది. బోయపాటి దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రం ఘన విజయాన్ని సాధించింది. గతేడాది డిసెంబర్‌లో విడుదలైన ఈ చిత్రం టాలీవుడ్ బాక్సాఫీస్ దగ్గర కలెక్షన్ల ప్రభంజనం సృష్టించింది. ఈ చిత్రంలో అఘోరాగ బాలకృష్ణ నటన ప్రశంసనీయం. హిందూ ధర్మాలు, హిందు టెంపుల్స్ గురించి బోయపాటి చెప్పిన తీరుకు ప్రేక్షకులు ఫిదా అయ్యారు. ఈ చిత్రం వెండి తెరపైనే కాకుండా బుల్లితెరపై, ఓటీటలలో కూడా సంచలనాలు సృష్టించాయి. తాజాగా ఈ చిత్రం మరో అరుదైన ఘనతను సాధించింది. అఖండ చిత్రం ఏకంగా 175రోజులు ఆడింది. గుంటూరులోని చిలకలూరిపేటలో ఉన్న రామకృష్ణ థియేటర్లో అఖండ 175రోజులు పూర్తి చేసుది. దీనిపై థియేటర్ యాజమాన్యం 'సినిమా విడుదలై ఇన్ని రోజులైనా ప్రేక్షకాదరణ ఏ మాత్రం తగ్గలేదని కలెక్షన్లు బాగానే వస్తుండటంతో సినిమాను థియేటర్లలో ప్రదర్శిస్తున్నామని' వెల్లడించారు. ఈ చిత్రానికి సీక్వెల్ కూడా ఉండనున్నట్లు గతంలోనే బోయపాటి చెప్పాడు. ఇక బాలయ్య ప్రస్తుతం గోపిచంద్ మలినేనితో ఓ యాక్షన్ చిత్రాన్ని చేస్తున్నాడు. దీని తర్వాత అనిల్ రావిపూడితో సినిమా చేయనున్నాడు.

## వర్చువల్ విధానంలో సినిమాల నిర్మాణం

### నిర్మాతలకు భారీగా తగ్గనున్న ఖర్చు

### అందుబాటులోకి తీసుకుని వస్తున్న అన్నపూర్ణ



గ్రాఫిక్స్‌తో ఇప్పటికేమాయచేస్తున్న సినిమా వాళ్లు..ఇక వర్చువల్‌తోనూ మాయచేయబోతున్నారు. ఇప్పటికే టీవీల్లో వర్చువల్ విధానం ద్వారా బ్యాక్ గ్రౌండ్ చిత్రాలను చూపిస్తున్నారు. ఇప్పుడు సినిమా నిర్మాణంలోనే ఇది ప్రవేశించింది. ఒక సినిమా తీయాలంటే.. సన్నివేశానికి తగ్గట్టు లొకేషన్స్ వెతుక్కోవాలి. దేశాలు దాటి షూటింగ్ చేయాల్సి వస్తుంది. వీసా, విమానటిక్కెట్లు, అకామడేషన్, షూటింగ్ సామగ్రి.. ఇలా నిర్మాతకి బోలెడంత ఖర్చు. తీరా లొకేషన్‌కు వెళ్ళాకా వాతావరణం బాగోకపోతే ఆరోజు షూటింగ్ బంద్. ఖర్చు పెట్టిన డబ్బంతా వృధా. ఈ సమస్యలకు చెక్ పెట్టే అత్యాధునిక సాంకేతికతే వర్చువల్ ప్రొడక్షన్ టెక్నాలజీ. ఈ సాంకేతికతతో ఒక చిన్న గదిలో మొత్తం షూటింగ్‌ను కానిచ్చేయొచ్చు. పినిమా ప్రపంచంలో ఈ సరికొత్త టెక్నాలజీని దేశంలోనే తొలిసారిగా హైదరాబాద్ లోని అన్నపూర్ణ స్టూడియోస్ లో ప్రారంభిస్తున్నారు. అక్టోబర్‌లో షూటింగ్స్ ప్రారంభం కానుండడం విశేషం. హిమాలయాల సీన్ తీయాలంటే.. హిమాలయాల వరకూ వెళ్ళాల్సిన అవసరం లేదు. ఒక పెద్ద తెరపై హిమాలయాల బ్యాక్ గ్రౌండ్ కనిపించేలా చేసి.. దాని ముందు నటిస్తే చాలు. సినిమాలో చూస్తే నిజంగానే హిమాలయాల్లో తీసినట్టు ఉంటుందా సీన్. దాన్ని సుసాధ్యం చేసేదే వర్చువల్ ప్రొడక్షన్ టెక్నాలజీ . ఇప్పటికే విదేశాల్లో అందుబాటులోకి వచ్చిన ఈ టెక్నాలజీ .. ఇప్పుడు భారతీయ సినీ చిత్ర పరిశ్రమలోకి అడుగుపెట్టబోతున్నది. ఈ సాంకేతికతతో కూడిన వేదికను అన్నపూర్ణా స్టూడియోస్ లో ఏర్పాటు చేయబోతున్నారు. లొకేషన్, స్పేస్, బ్జడెట్ పరిమితులకు లోబడి రాసుకున్న కథను సినిమాగా, వెబ్ సిరీస్ గా తీర్చిదిద్దేందుకు ఈ వేదిక చక్కగా ఉపయోగపడుతుందని నిపుణులు అంటున్నారు. ఆన్ లొకేషన్ ప్రొడక్షన్ ఖర్చుల్ని తగ్గించి, మొదటి షాట్ నుంచి చివరి షాట్ వరకూ ప్రత్యక్షంగా చూడగలిగే, సమయం, డబ్బును ఆదాచేసే టెక్నాలజీ ఇది అని చెబుతున్నారు.

## పృథ్వీరాజ్ చౌహాన్‌గా అక్షయ్




సౌత్ మూవీ, నార్త్ మూవీ, పాన్ ఇండియా సినిమా.. ఇలా విభజించి మాట్లాడటం తనకు నచ్చదంటున్నాడు బాలీవుడ్ స్టార్ అక్షయ్ కుమార్. అతడు ప్రధాన పాత్రలో నటించిన పృథ్వీరాజ్ మూవీ తెలుగు, తమిళం, హిందీలో జూన్ 3న విడుదలవుతోంది. చంద్రప్రకాశ్ దర్శకత్వం వహించిన ఈ మూవీలో అక్షయ్ మహారాజు పృథ్వీరాజు చౌహాన్‌గా నటించాడు. తాజాగా ఆయన ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. సినిమా ఇండస్ట్రీని ఉత్తరాది, దక్షిణాది అని ఎందుకు వేరు చేసి మాట్లాడుతున్నారో ఇప్పటికీ అర్థం కావడం లేదన్నాడు. ఏ సినిమా అయినా సరే బాక్సాఫీస్ దగ్గర బాగా ఆడితే అంతే చాలన్నాడు. బ్రిటీష్ పాలకులు ఇండియాను విభజించి పాలించారని, ఇప్పటికీ దాని నుంచి మనం ఏమీ నేర్చుకోలేదని అనిపిస్తోందని తెలిపాడు. ఉన్నది ఒకటే ఇండస్ట్రీ అని, దాన్ని మెరుగుపర్చేందుకు మనమందరం కలిసి పని చేయాలన్నాడు. అంతేకానీ సౌత్ ఇండస్ట్రీ, నార్త్ ఇండస్ట్రీ అని మాట్లాడితే తనకసలు నచ్చదన్నాడు.

## త్వరలో ఖుషి సెకండ్ షెడ్యూల్




రౌడీ హీరో విజయ్ దేవరకొండ, టాలీవుడ్ స్టార్ హీరోయిన్ సమంతలు నటిస్తున్న 'ఖుషి'కి సంబంధించిన ఆసక్తికర అప్ డేట్ వచ్చేసింది. శివ నిర్వాణ దర్శకత్వంలో ఈ మూవీ తెరెకెక్కుతోంది. మైత్రీ మేకర్స్ బ్యానర్‌పై రూపొందుతున్న ఈ మూవీ గురించి డైరెక్టర్ శివ ఇంట్రెస్టింగ్ అప్ డేట్ ఇచ్చారు. మూవీ ఫస్ట్ షెడ్యూల్ పూర్తయ్యిందని, తొందరలోనే తర్వాతి షెడ్యూల్ హైదరాబాద్‌లో ప్రారంభించబోతున్నట్లు తెలిపారు. ఈ విషయాన్ని ట్విట్టర్ ద్వారా తెలిపారు. సమంత, విజయ్ దేవరకొండ, వెన్నెల కిశోర్, చిత్ర యూనిట్ సభ్యులకు థాంక్స్ చెబుతున్నట్లు వెల్లడించారు. ఈ సినిమా 2022, డిసెంబర్ 23వ తేదీన విడుదల చేయనున్నట్లు గతంలోనే ప్రకటించిన సంగతి తెలిసిందే. తమిళం, మలయాళం, కన్నడ, తెలుగు భాషల్లో రిలీజ్ చేయనున్నారు. ఈ సినిమా చిత్రీకరణ గత కొన్ని రోజులుగా కాశ్మీర్ లో కొనసాగుతోంది. గత నెల 23వ తేదీ నుంచి కాశ్మీర్ లో రెగ్యులర్ చిత్రీకరణ చేశారు. అందమైన లోకేషన్స్ లో కీలక సన్నివేశాలు చిత్రీకరించినట్లు సమాచారం. ఫస్ట్ షెడ్యూల్ పూర్తి చేసుకున్న సందర్భంగా చిత్ర యూనిట్ సంతోషంగా ఉంది. కాశ్మీర్ బ్యాక్ డ్రాప్ లో ప్రేమ కథ ఉంటుందని తెలుస్తోంది. ఇందులో సమంత.. సంప్రదాయ కుటుంబానికి చెందిన యువతిగా, విజయ్ స్టైలిష్ యూత్ గా కనిపించనున్నట్లు తెలుస్తోంది. ఇటీవలే విడుదలైన ఫస్ట్ లుక్ పోస్టర్ చూస్తే అదే అర్థమౌతోంది. ఈ మోషన్ పోస్టర్ కు అభిమానుల నుంచి భారీగా స్పందన లభించింది. షూటింగ్ లో దిగిన ఫొటోలను సమంత సోషల్ మీడియా ద్వారా అభిమానులకు తెలియచేస్తోంది.

Edited, Printed, Published & owned by **GOSUKONDA PRUDHVIRAJU**, Published From, H.No. 6-17, VI:PALIVELA, MANDAL:MUNUGODE, DIST: NALGONDA - 508244, TELANGANA,
Printed at **GPR PUBLICATIONS**. H.NO: 6-17, VI:PALIVELA, MANDAL:MUNUGODE, DIST: NALGONDA - 508244, Editor: **GOSUKONDA PRUDHVIRAJU**,
TITLE CODE.TELTEL02057, Cell:8464816456 Email: aksharavelugudaily@gmail.com, Website: www.aksharavelugu.com